ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ★ ★

Regd.A-588.

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

ఆంధ్రభూమి చందారేట్లు

	స్థానికంగా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	రు. 23-00	28-00	35-20
అర్ధ సంవత్సరానికి	రు. 12-00	15-00	18-60
మూడు నెలలకు	రు. 6-25	8-00	9-80

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాజుయల్ 99 అం॥ వరకు కాలం అం॥ 1కి	4-00
కంట్రాక్టు 100 అం॥ 12 నెలలకు „	3-00
కంపెనీల టెండర్లు. కోర్టునోటీసులు „	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు „	4-00

సంపుటి 4 : సంచిక 180 * సికింద్రాబాద్ 3-4-1964 శుక్రవారం * 6 పేజీలు : 7 నయాపైసలు

జాతి లక్షించిన సమాజ వ్యవస్థకు అనుగుణంగా కార్మిక విధానం

పరిశ్రమల యజమానుల సంఘ సమావేశంలో సంజీవయ్య ఉద్ఘాటన

పారిశ్రామిక సంబంధాల గురించి నిరాశా నిస్పృహలు లేబుచ్చే అవసరం లేదనిప్రకటన

న్యూఢిల్లీ ఏప్రిల్ 2 (పి టి ఐ)

జాతీయ విధానంలో కార్మిక విధానం అంతర్భాగంగా ఉండడం అవసరమని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు ఇక్కడ అన్నారు.

అఖిలభారత పరిశ్రమల యజమానుల సంఘ 31 వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ అయన పై విధంగా అన్నారు.

నిరీత సాంఘిక వ్యవస్థ స్థాపనకు నిర్దిష్ట లక్ష్యసాధనకు ప్రాధాన్యమిస్తూ దానికి అనువైన జాతీయ విధానాన్ని రూపొందించుకొన్నామనే విషయాన్ని గుర్తుంచుకోవాలనీ, అందువల్ల కేవలం సత్సంబంధాల ఏర్పాటుకు అనువైన రీతిలో మాత్రమేకాక దేశాభివృద్ధి అవసరాలకు అనుగుణమైనరీతిలో సాంఘిక న్యాయసాధనకు దీలయిన కార్మిక విధానాన్ని అనుసరించాలనీ శ్రీ సంజీవయ్య అన్నారు.

ప్రభుత్వవిధానాన్ని అందరూ ఆమోదించారనీ వ్యవస్థీకృతమైన కార్మిక యాజమాన్య వర్గాలు దానికి సమ్మతించాయనీ అయన అన్నారు. అనకి కల విషయాలతో సంప్రతించే నిర్దిష్టమైన అంశాలను రూపొందించడం జరిగిందనీ త్రైపాక్షిక సలహా సంఘంలోనే ముఖ్యమైన విధానాలను రూపొందించడం జరిగినదని ఆయన అన్నారు.

"పరిశ్రమలలో యాజమాన్య వర్గానికీ, కార్మికులకూమధ్యగలసంబంధాలు చెడిపోయాయని శ్రీ కొరాగి అన్న మాటను ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నారు

మీరు అవిధంగా నిరాశ చెందడం పూర్తిగా సమర్థనీయం కాదని నాఅభిప్రాయం ప్రవర్తనానియమావళిలోను, పారిశ్రామిక శాంతి తీర్మానంలో నా విశ్వాసం నాకున్నది. అవిశ్వాసం పడలే సంఘటన ఇంత వరకూ ఏమీ సంభవించలేదు "

గత సంవత్సర కాలంలో కార్మికులు తమ నిత్యజీవనంలో ఎన్నో ఇబ్బందులకు గురయిన విషయం ధరలు పెరగటంవల్ల నిరాశచెందారనే విషయమూ అందరికీ తెలిసినదేనని ఆయన అన్నారు 1963లో నష్టమైన పనిరోజులసంఖ్య 1962లో సంఖ్యకు సగంకంటే తక్కువగా ఉన్నట్టు శాఖాపరమైన అంచనాల వల్ల తెలినదనీ ఈ సంఖ్యకు అంచనాలలో పెరిగినప్పటికీ. 1962లో నష్టపోయిన పనిరోజులకంటే మాత్రంచాలా తక్కువగాఉంటుందని ఆయనఅన్నారు. ఎన్నో ఇబ్బందులు తిటస్థించినప్పటికి ఎవరి కర్తవ్యాన్ని వారు పాటించారనే దానికి ఇదే నిదర్శనమని ఆయన అన్నారు

క్రమశిక్షణా నియమావళి శాంతి తీర్మానాల ప్రకారం నిర్వర్తించవలసిన విధులను నిర్వర్తించకుండా తప్పుకోవడానికి కొన్ని యత్నాలు జరిగినమాట వాస్తవమేనని ఆయన ఒప్పుకున్నారు. అయితే ఒక పక్షంవల్ల నే లోపాలుజరగలేదని భావించడం లోనంబేసినంత మాత్రాన మరోపక్షంకూడా చేయడం ఎంతమాత్రం సమర్థనీయం కాదనీ శ్రీ సంజీవయ్య అన్నారు.

ధరల పెరుగుదల ప్రతి ఒక్కరికి ఆందోళన కరంగా పరిణమించినదని సమర్థవంతంగా సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వం అభిలషిస్తున్నదనీ మంత్రి అన్నారు. ధరలు పెరగడానికి వ్యవసాయోత్పత్తి పడిపోవడమే కారణమైనప్పటికీ పరిశ్రమలలో సామరస్య పూరిత వాతావరణం చెడిపోవడం వల్ల ఉత్పత్తి ఆగిపోకుండాచూడడానికి ప్రభుత్వమూ, యజమానులూ చర్యలు గైకొనడం అవసరమని అయన అన్నారు.

ధరలు పెరగకుండానిరోధించడానికి దౌకధర డిపోలు, వినియోగదారుల స్టోర్సులను ఏర్పాటు చేయడంకంటే

(మిగతా 2వ పేజీలో)

నగరంలో వరొక లేబరేటరీ స్థాపించే అవకాశం

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

ప్రయోగాలకొరకు ఒక లేబరేటరిని హైదరాబాదులో నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నది.

మెడికల్ స్టోర్సు డిపో కార్యకలాపాలు విస్తృతమైన కారణంగా ఈ లేబరేటరిని నెలకొల్పాలని సంకల్పం.

షేక్ అబ్దుల్లా విడుదల నిర్ణయం పెరాధాకృష్ణన్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (పి టి ఐ)

షేక్ అబ్దుల్లాను విడుదలచెయ్యాలన్న నిర్ణయం "నమ్మకంమీద చేసిన పని" అని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు ఇక్కడ అన్నారు.

కళాకారులకు అర్జున అవార్డులు ఇవ్వడానికి ఏర్పాటైన సభలో రాష్ట్రపతి పై ప్రస్తావన తీసుకువచ్చారు.

రాష్ట్రపతి ఇలా అన్నారు:

"సత్యజీవితంలో అనేక సంక్షోభాలు ఎదురవుతూనే ఉంటాయి. అటో, ఇటో నిర్ణయించవలసివస్తుంటుంది. ఇటీవల నే అలాంటిది నేనొక్కటి చేశాను. షేక్ అబ్దుల్లామీద నమ్మకం ఉంచి ఆయనను విడుదలచేశాం. షేక్ అబ్దుల్లా, ఆయన అనుయాయులుగూడామన నమ్మకానికి విఘాతంకలిగిస్తారని నమ్ముతున్నాం."

అబ్దుల్లా కేసు ఉపసంహరణపై న్యాయశాస్త్ర అంశాలపరిశీలన

జమ్మూ, ఏప్రిల్ 2 (పి.టి.ఐ.)

జమ్మూ-కాశ్మీర్ ప్రభుత్వం షేక్ అబ్దుల్లా, తదితరులపై కేసును ఉపసంహరించుకోవడానికి వీలు కల్పించే నిమిత్తం న్యాయశాస్త్ర రీత్యా గైకొనవలసిన ప్రాథమిక చర్యల గురించి రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ రాజా జస్వంత్ సింగ్, న్యాయపరిపాలన శాఖ ప్రస్తుతం పరిశీలన జరుపుతున్నారని ఇక్కడ అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

కేసును ఉపసంహరించుకోవడానికి అనుమతి కోరుతున్న దరఖాస్తు ముసాయిదాను తయారు చేస్తున్నారు. దీనిని రాష్ట్రప్రభుత్వం ఆమోదించిన తర్వాత, కోర్టులో దాఖలుచేయడం జరుగుతుంది.

ఇది ఇలా ఉండగా, రాష్ట్ర హోమ్ మంత్రి శ్రీ డి పి. ధార్ నేడువిమానంలో ఢిల్లీ వెళ్ళారు. ఆయన అక్కడ ప్రధాని నెహ్రూను, కేంద్ర హోమ్ మంత్రి శ్రీ జి. యల్. నందాను, ఇతర అగ్రనాయకులనుకలసుకొని, షేక్ అబ్దుల్లాను విడుదల చేయాలన్న నిర్ణయానికి రావడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని వారికి వివరిస్తారు.

విడుదల అనంతరం, షేక్ అబ్దుల్లా శ్రీనగర్ వెళ్లే ముందు కొన్ని రోజులు జమ్మూలో గడపాలని యోచిస్తున్నారని ఆయన సన్నిహిత వర్గాలవారు పేర్కొంటున్నారు.

ప్రతిరోజు పలువురు మిత్రులు, అభిమానులు షేక్ అబ్దుల్లాను కలసుకొంటున్నారు.

శ్రీ శాస్త్రితో కాశ్మీర్ హోంమంత్రి చర్చలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 2 (పి టి ఐ)

కాశ్మీర్ హోం శాఖ మంత్రి శ్రీ డి. పి. ధార్ జమ్మూ నుండి నేడు సాయంత్రం ఇక్కడికి వచ్చారు.

జమ్మూ కాశ్మీర్ అడ్వకేట్ జనరల్ శ్రీ జస్వంత్ సింగుఆయన వెంటవచ్చారు. ఇక్కడికి చేరిన వెంటనే వారు కేంద్ర మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నివాసానికి వెళ్ళి చర్చలు జరిపారు.

షేక్ అబ్దుల్లా విడుదలకుసంబంధించిన విషయాలను వారు చర్చించినట్టు తెలుస్తున్నది.

శ్రీ ధార్ ప్రధానినెహ్రూనుకూడా కలుసుకొనగలరని తెలుస్తున్నది.

టాటానగర్ సమీపంలో రైలెయిన్ ప్రమాదం: 17మందికి గాయాలు

కలకత్తా, ఏప్రిల్ 2 (పి.టి ఐ)

టాటానగర్ కు 11 కిలోమీటర్ల దూరంలో నేటిరాత్రి 10-25గంటలకు శాంతి-హౌరా ఎక్స్ ప్రెస్ ఒక చిన్న ఇంజనుతో ఢీకొన్న ఫలితంగా 17మందికి గాయాలు తగిలాయి.

అగ్నేయ రైల్వే పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఒక పత్రికా ప్రకటనలో పై విషయం తెలియ చేసారు.

ఇంజనులో పనిచేస్తున్న సిబ్బందికి కూడా గాయాలు తగిలాయి.

గాయపడిన వ్యక్తులకు గార్డు ప్రథమ చికిత్స చేశారు.

రైలుపెట్టెలేవీ పట్టాలు తప్పలేదు. టాటానగర్ నుంచి, చక్రధరపురంనుంచి రెండు ఖాళీ రైలు ఇంజన్లను పంపించి ప్రయాణీకులకుతి వసక ల్పించారు.

దొరైస్వామి కాలధర్మం

దక్కన్ క్రానికల్ మాజీ సబ్ ఎడిటర్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, ఏప్రిల్ 2

'దక్కన్ క్రానికల్' పత్రికలో సీనియర్ సబ్ ఎడిటర్ గాపనిచేసి రిటైరైన దొరైస్వామన్ నిన్న రాత్రి కాలధర్మం చెందారని తెలియచేయడానికి విచారిస్తున్నాము.

శ్రీ థామస్ వయస్సు 63 సంవత్సరాలు. ఆయన కొంతకాలంగా అస్వస్థులుగా ఉంటూ బుధవారం రాత్రి 8గంటలకు ఇక్కడ కన్నుమూసారు.

రేపు సాయంత్రం 5 గంటలకు శ్రీ థామస్ భౌతిక కాయాన్ని సైఫిల్ లేంజిలోని ఆయన నివాసం నుండి ఊరేగింపుగా తీసుకువెళ్ళి, సెయింట్ థామస్ ఎస్.పి జి. శ్మశాన వాటికలో

(మిగతా 8వ పేజీలో

ఏనుగుల మింగే ఘనులు!

ఈపీ టౌన్, ఏప్రిల్ 2

వచ్చేజూన్ నెలలో ఫిలడెల్ఫియాలో జరిగే అమెరికా డెమోక్రటిక్ పార్టీ మహాసభ విందులో వడ్డించే ముఖ్య వంటకాలలో ఏనుగు మాంసం కూర ఒకటి

ప్రత్యర్థిపార్టీ అయిన రిపబ్లికన్ పార్టీకి ఏనుగు ఎన్నికలచిహ్నం అందుచేత వారిఎన్నికలచిహ్నాన్ని తినేస్తే వారిపై గట్టిగా దెబ్బ తీసినట్టవుతుందని డెమోక్రాట్ల భావనట

నైరుతి ఆఫ్రికానుండి ఈవిందు నిమిత్తం 100 పౌనుల ఏనుగు మాంసం పంపడానికి లిండ్ బర్గ్ లో సన్నాహాలు జరుగుతున్నాయి. (నఫెన్)

షిల్లాంగ్‌లో పాక్ దౌత్య కార్యాలయం రద్దు చేయాలని అభ్యర్థన

గౌహతి, ఏప్రిల్ 2 (పి టి ఐ)

షిల్లాంగ్ లోని పాకిస్తాన్ అసిస్టెంటు హైకమిషనరు కార్యాలయం చర్యలపట్ల 'శీఘ్ర ఆందోళన'ను వ్యక్తంచేస్తూ 'ఈ కార్యాలయాన్ని వెంటనే మూసివేయటానికి అవసరమైన చర్యలను' భారత ప్రభుత్వం తీసుకోవాలని అభ్యర్థిస్తూ నిన్న రాత్రి శ్రీ శరత్ చంద్ర సిన్హా అధ్యక్షత క్రింద యిక్కడ జరిగిన అస్సాం ప్రదేశ్ కాంగ్రెసు కమిటి సమావేశంలో తీర్మానించారు

పాకిస్తానీల అక్రమ ప్రవేశం, రాష్ట్ర భద్రత మూర్పు పాకిస్తాన్ నుండి వలసవచ్చే శరణార్థులు మొదలైన సమస్యలను గురించి ప్రారంభంలో సుదీర్ఘమైన చర్చలు జరిపారు.

బైజిల అధ్యక్షుడు గౌలార్ట్ రాజీనామా

సెనార్ రనీరిమజ్జిల్లి ప్రమాణ స్వీకారం

రియోడిజనీరో, ఏప్రిల్ 2

బ్రెజిల్ అధ్యక్షపదవికి గౌలార్ట్ రాజీనామా చేసినట్టు ఒక వక్త వార్తలు రాగా ఆయన రాజీనామా చేయలేదని, చేయబోరని గౌలార్ట్ అధ్యక్షుడి పార్లమెంటు సభ్యుడూ అయిన పోర్టో అలెగ్రి ప్రకటించారు. బ్రెజిలియాలో ఉన్న గౌలార్ట్‌తో తాను మాట్లాడినట్టు అలెగ్రి అన్నారు

గౌలార్ట్ తరువాత బ్రెజిల అధ్యక్షుడుగా కాంగ్రెసు అధ్యక్షుడు సెనార్ రనీరి మజ్జిల్లి ప్రమాణస్వీకారం చేసినట్టు న్యూయార్కు రేడియో ప్రకటించింది

దేశమంతటా ప్రశాంత వాతావరణం నెలకొన్నట్టు రేడియోలో ప్రసంగిస్తూ మజ్జిల్లి అన్నారు.

బ్రెజిలియా నుండి సోర్ అలెగ్రి గౌలార్ట్ వెళ్ళినట్టు అధ్యక్ష భవన సిబ్బంది అధికారి సెనార్ డార్సు రుడీరో గత రాత్రి కాంగ్రెస్‌కు తెలిపారు.

కాంగ్రెస్ ప్రత్యేక సమావేశం గత రాత్రి జరిగింది. క్లిష్టపరిస్థితి నెలకొన్న సమయాలలో గౌలార్ట్‌తనస్థానాన్నివదలి పారిపోవడం అధికమైనందువల్ల దేశ అధ్యక్ష పదవి ఖాళీగా ఉన్నట్టు ప్రకటించాలని కాంగ్రెస్ తీర్మానించింది.

ఆదాయంపన్ను బకాయిలు 193 కోట్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (పి.టి.ఐ.)

1963వ సంవత్సరాంతంనాటికి 192 కోట్ల 99 లక్షల రూపాయలు ఆదాయం పన్ను బకాయిలు ఉన్నవని ఆర్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి నేడు లోక్ సభలో వెల్లడించారు.

బకాయిలను వసూలు చేయడానికై ఆదాయంపన్ను చట్టంలో పేర్కొన్న సకల చర్యలను గైకొనడం జరుగుతున్నదని ఆయన చెప్పారు.

సుప్రీంకోర్టు నోటీసు గురించి లోక్ సభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

యు. పి. అసెంబ్లీ-హైకోర్టు మధ్య వివాదాన్ని పురస్కరించుకొని సుప్రీం కోర్టు జారీచేసిన నోటీసు తమకింకా అందలేదని లోక్ సభలో స్పీకర్ శ్రీ హుకుంసింగ్ నేడు వెల్లడించారు.

లోక్ సభకు నోటీసు పంపినట్టు పత్రికలలో వార్త వచ్చింది గనుక, విచారణ సమయంలో సభకు ఎటువంటి ప్రాతినిధ్యం ఉండాలనే విషయం సభే నిర్ణయించాలని శ్రీ రాంసేవక్ యాదవ్ అనగా స్పీకర్ పై విషయం చెప్పారు.

గోషామహల్ శ్రీ అపహరణ కేసులో నిందితులందరికి ఐదు సంవత్సరాల ఖైదు

సికింద్రాబాద్, ఏప్రిల్ 2 (ఎ.ఎన్.ఎస్)

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశంపై రోషన్ ఖాన్ అపహరణ కేసుపై పునర్విచారణచేసిన 3వ అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ ఎ. వెంకటయ్య కేసులో ముద్దాయిలుగావున్న రామచందర్ సింగు మరో నలుగురికి విడివిడిగా 5 సంవత్సరాల కఠినశిక్ష విధిస్తూ నేడు తీర్పుచెప్పారు.

ఈ కేసులో మూడవ అడిషనల్ సెషన్సుజడ్జి ఇచ్చిన తీర్పు 5.6 పేజీలు వున్నది.

పాసిక్యూషన్ తెలిపిన అభియోగాలు దృష్ట్యా ఐదుగురు ముద్దాయిలు నేరం చేసినట్టు రుజువు చేయడానికి వారిపై చేసిన నేరారోపణలు (అపహరణ, అక్రమ నిర్బంధం) సరియైన కారణంలుగా కోర్టుకు గోచరించినట్టు తీర్పులో వెల్లడించారు. తీర్పు వివరాలు యిలా:-

కేసులో మొదటి ముద్దాయి రామచందర్ సింగ్ ఉప్పల్ గ్రామంలో ధనిక భూస్వామి యని పేర్కొన్నారు.

రామచందర్ సింగుపై 109, 363 ఐ. పి. సి. సెక్షన్ల(అపహరణ,బోర్డులం సేరం) క్రింద, 109, 342 ఐ. పి. సి. సెక్షన్లు(అక్రమ నిర్బంధానికి బోర్డులం క్రింద పెట్టిన ఆరోపణలను విచారించి అతనికి 5 సంవత్సరాల శిక్షవిధించారు.

కేసులోని మిగతా నలుగురు ముద్దాయిలు మాలిక్ అహ్మద్ అనే కైఖర్ మొయినుద్దీన్, సర్వార్ హుసేన్, అలీఖాన్ అహమ్మద్ ఆనే పహిల్వాన్ పై చేసిన నేరారోపణలను జడ్జి విచారించి వారికి విడివిడిగా శిక్షలు చెప్పారు.

రోషన్ ఖానం అపహరణ కేసులో మొదటి ముద్దాయి అయిన రామచందర్ సింగ్ ప్రవర్తనను తీర్పులో జడ్జి ప్రస్తావించి భర్త పోషణలో తన ముగ్గురు బిడ్డలతో జీవిస్తున్న రోషన్ ఖానంను రామచందర్ సింగ్ దురుద్దేశంతో తన నలుగురు అనుచరుల సహాయంతో అపహరించి అక్రమ నిర్బంధంలో వుంచడానికి ప్రయత్నించాడన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు.

రామచందర్ సింగ్ అభీష్టాన్ని నెరవేర్చడానికి అతని నలుగురు అనుచరులు రోషన్ ఖానంను బలవంతంగా అపహరించి అక్రమ నిర్బంధంలో వుంచారన్నారాయన.

కేసులో మొదటి ముద్దాయి అయిన రామచందర్ సింగుకు 109.363 ఐ.పి.సి. సెక్షన్ క్రింద 5 సంవత్సరాల కఠిన శిక్ష. 109.342 ఐ.పి.సి. సెక్షన్ల క్రింద మరో ఆరుమాసాల కఠినశిక్ష విధిస్తూ ఈ శిక్షను ఏక కాలంలో అనుభవించాలని జడ్జి తీర్పుచెప్పారు.

అయితే సింగుపై 109.354 ఐ. పి. సి. సెక్షన్ల క్రింద చేసిన నేరారోపణను విచారించి వాటినుండి అతనిని విముక్తుని చేసారు. కైఖర్ సు 506 ఐ.పి.సి సెక్షన్ క్రింద 6 మాసాల కఠిన శిక్ష విధించారు.

కేసు వివరాలు

రోషన్ ఖానం 1963 మార్చి-13 వ తేదీ సాయంత్రం బజారుకు వెళ్ళుతుండగా కైఖర్ మిగతా ముగ్గురు తోటి వచ్చి వుండి ఆమెను బలాత్కారంగా ఒక టాక్సీలోకి తెచ్చారు. తర్వాతవారు ఆమెను హాస్టలు లో ఉప్పల్ లోని రామచందర్ సింగువద్దకు తీసుకు వెళ్లారు.

సాయిన్యస్ సింగ్ పోలీసు సిబ్బంది ఇన్స్పెక్టర్ శ్రీ సత్యారావు, సబ్

(మిగతా 8వ కాలంలో)

మంత్రులపై అవినీతి ఆరోపణల విచారణకు కమిటీ నియామకం

రాష్ట్రపతి రూపొందించే జాబితానుండి సభ్యుల ఎన్నిక జరగాలని సూచన: పార్లమెంటుకు నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

మంత్రులస్థాయిలో అవినీతిని నిర్మూలించడానికి ప్రధాని సలహాపై రాష్ట్రపతి కొందరువ్యక్తుల జాబితా నొకదానిని రూపొందించాలని, అజాబితాలోని వ్యక్తులంతా కలసి శాశ్వత న్యాయస్థానంగా వ్యవహరించరనీ, ఏ మంత్రిపైనైనా అవినీతి ఆరోపణల విచారణ జరుపవలసి వచ్చినప్పుడు జాబితాలోని ముగ్గురు వ్యక్తులను రాష్ట్రపతి తాత్కాలికంగా విచారణకై నియమించాలని సంతానం కమిటీ సూచించింది.

నిందితుని ప్రాసిక్యూట్ చేయాలా లేకవిచారణకమిషన్‌ను నియమించాలా అన్న విషయంలో సిఫార్సు చేయడం, నేరారోపణకు సరియైన ఆధారమున్నదీ లేనిదీ చూడడం ఈ శాశ్వత లికదర్యాప్తు సంఘానికిఉండేఅధికారాలనికూడా సంతానం కమిటీ సూచించింది.

150 పేజీలసంతానం కమిటీనివేదికను కేంద్ర హోంమంత్రి శ్రీ జి. యల్. నందా నేడు లోక్ సభకుసమర్పించారు.

ఎనిమిదిమంది సభ్యులతో ఉమ్మడిగా ఈ కమిటీ తమ నివేదికలో మంత్రులపైని ఆరోపణల దర్యాప్తు కేంద్ర విజిలెన్స్ కమిషన్ ద్వారా జరుగరాదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

మంత్రుల ఆస్తుల సముపార్జన,ఇతర మార్గాలు స్వీకారం, ఆదాయవ్యయాలు ప్రకటన మొదలైనవాటికి సంబంధించి ఒక ప్రవర్తనా నియమావళి వంటిది ఉండాలని. ఈ నియమావళిని పార్లమెంటు సభలు శాసనసభల ఆమోదం పొందిన తరువాత ప్రధాని, ముఖ్య మంత్రులు అమలు పరచాలని సంతానం కమిటీ సూచించింది.

అవినీతి నిర్మూలనకు అనుకూల వాతావరణం వృద్ధిచేయడంలో శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు మత నిజాయితీ, రుజు వర్తనాల ద్వారా ప్రధానవర్తనాలద్వారా ప్రధానపాత్ర నిర్వహించగలదని కమిటీ అభిప్రాయపడింది.

కొందరు పార్లమెంటు సభ్యులు,

(మిగతా 8వ పేజీలో)

కామినేని ఈశ్వరరావు మరి ఆరుగురికి అర్జున అవార్డులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (పి.టి.ఐ)

1963వ సంవత్సర కాలానికి ఏడుగురు అగ్రస్థాయి క్రీడాకారులకు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు అర్జున అవార్డులను ప్రదానంచేసారు.

ప్రదానోత్సవం రాష్ట్రపతి భవన్‌లోని అశోక హాలులో జరిగింది.

నేడు అర్జున బిరుదాన్ని పొందిన వారిలో శ్రీ కామినేని ఈశ్వరరావు (వెయిట్ లిఫ్టింగ్) కూడా ఉన్నారు. శ్రీయుతులు చుని గోస్వామి, జగ్జీత్ సింగ్, చరంజిత్ సింగ్, కాహార్ సింగ్, గణపత్ అంబాల్కర్ ఈ బిరుదులను పొందారు. స్టీఫీడిసౌజా అనే మహిళ కూడా బహుమతిని పొందారు.

షెడ్యూల్డు తరగతుల సంక్షేమ కార్యకలాపాల సమన్వయం

రాష్ట్రానికి కేంద్ర ఉన్నతాధికారి నియామకం

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

ఆంధ్రప్రదేశ్ లో షెడ్యూల్డుకులాలు, షెడ్యూల్డు తెగలు తరగతుల ప్రజల సంక్షేమ కార్యకలాపాలను సమన్వయపరచడానికి రాష్ట్రం ఒక ఉన్నతాధికారిని హైదరాబాద్ పంపడానికి కేంద్ర హోంమంత్రిత్వశాఖ నిర్ణయించింది.

అసెంబ్లీ సభ్యులను ఈ విషయాన్ని ప్రభుత్వం తెలియజేస్తుంది.



ప్రత్యేకతతో వేయువారు:
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
బొంబాయి - 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT.(P)4014 Greens' Advtg.

పంచాంగం

శుక్రవారం
3-4-1964

శ్రీక్రోధి సంవత్సర అధిక చైత్రబహుళ షష్ఠి సాయంత్రం 7-40 వరకు. శ్వేష్ట వగలు 2-36 వరకు. వర్జ్యం రాత్రి 11-36 మొదలు 1-24 వరకు.

వ్యాపారస్తులకు - వెండిబంగారాలు మార్పులుండవు. ప్రతి నూలుచురుకుగా ఉండును నూనె గింజలు మధ్యాహ్నం మంచిమంది. ధాన్యం కొద్ది పెరుగుదల.

రైతులకు:- మధ్యాహ్నం వరకు మరణయోగ ముండుటచే నూతన ప్రారంభములకు ప్రతికూలము. తరువాత చెట్లునాటుటకు, ఎదువులు తోలుటకు మంచిది

మంచిచెడ్డలు:- మామూలు వృత్తి వ్యాపారాలకు, బాకీ వసూళ్లకు. నూతన వ్యక్తులతో సంప్రదింపులకు విద్యావ్యాసంగాలకు, మంచిది. ప్రయాణాలకు, అధికారుల దర్శించుటకు, స్థిరాస్తి లావాదేవీలకు ప్రతికూలము.

అదృష్ట సంఖ్యలు:- 6-9-1.

ఆంధ్రభూమి

శుక్రవారం 3. ఏప్రిల్ 1964

ఆందోళన కలిగించే నిర్ణయం

షేక్ అబ్దుల్లా విడుదల తథ్యమని కొంతకాలంనుండి తెలిసినా, కాశ్మీర్ ప్రధాని అధికారికంగా ప్రకటనచేసిన సమయం మాత్రం ప్రధాని నెహ్రూనూ, లాల్ బహదూర్ శాస్త్రినీ యత్కించిత్ ఆశ్చర్యపరచింది. అబ్దుల్లా విడుదలగురించి కాంగ్రెస్ పార్టీ పెద్దలలోనే ఏకాభిప్రాయంలేదు. ఈసమయంలో విడుదలచేయడంవల్ల కొత్త చిక్కులురావచ్చునని కొందరి ఆందోళన. అసలే కాశ్మీర్ పరిస్థితి అమిత సంక్లిష్టంగా ఉంది. అక్కడి రాజకీయ నాయకులలో ఎవరి అభిమానం ఎటు పక్క ఉందో [illegible]గా తెలియడంలేదు. [illegible] మహమ్మద్ బక్షీపై [illegible] అభియోగా[illegible] ప్రభుత్వ [illegible] అసమర్థత [illegible] వినీతి పెచ్చు [illegible] జనానికి తెలిసిన [illegible] రహస్యం. మౌలానా మసూదీ ఏర్పాటు చేసిన "కార్యాచరణ సంఘం" యింకా రద్దు కాలేదు. హజరత్‌బాల్ సంఘటన గురించి ఆయన యింకా ఏవేవో ప్రకటనలుచేస్తూ, "అసలుదోషుల" పేర్లు బైట పెట్టాలని పట్టుబడుతూనే ఉన్నారు. కొత్త ప్రధాని గులామ్ మహమ్మద్ సాదిక్ వామపక్ష అతివాది అని ఢిల్లీకి తెలుసు. ఆయన అబ్దుల్లా పక్షపాతి.

ఈ పరిస్థితిలో అబ్దుల్లాను విడుదలచేయడానికి నిశ్చయించారు. ఆయన సైఖరిలో మార్పు వచ్చిన దాఖలాలు కొంతమైనా లేవు. అందుకే సాదిక్ అధికారిక ప్రకటన పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులకు ఆందోళన కలిగించింది. నిర్ణయాన్ని నెహ్రూ, లాల్ బహదూర్‌లు సమర్థించినా, ఇంత త్వరలో సాదిక్ ప్రకటన చేయడం వారికికూడా ఆశ్చర్యం కలిగించినట్లుంది. ఐనప్పటికీ గట్టిగా ఉండి, సాదిక్‌ను సమర్థించారు.

పోనీ, షేక్ అబ్దుల్లా ఏమైనా హామీలిచ్చారా అని కొందరు సభ్యులడిగితే, ప్రధాని నెహ్రూకు కోపం వచ్చింది. "హామీలు అడగనూ లేదు, యివ్వనూ లేదు. నిర్ణయం తీసుకున్నది కాశ్మీర్ ప్రభుత్వం; రాష్ట్రాల స్వయం నిర్ణయ ప్రతిపత్తిని అహరహమూ సమర్థించే సభ్యులు, యూపియంలో ఎందుకింత ఆందోళన చెందుతున్నారు? కేంద్రాన్ని సంప్రదించి తీరాలనే నిబంధనలేదు." అని జవాబిచ్చారట! వాదన యుక్తి యుక్తంగానే ఉంది. కాని, తక్కిన రాష్ట్రాలకు లేని ప్రత్యేక హోదా కాశ్మీర్‌కు ఉంది. తక్కిన రాష్ట్రాల ముఖ్యమంత్రులుంటే. కాశ్మీర్‌కు "ప్రధాని" ఉన్నాడు. అన్నీ ప్రత్యేక పరిస్థితులే! షేక్ అబ్దుల్లాకు ప్రత్యేక చరిత్ర ఉంది. అందువల్ల సభ్యులు ఆందోళనచెందుతున్నారు.

ఇప్పుడున్న ఘట్టంలో షేక్ సాహెబ్ విడుదల కాశ్మీర్ సుస్థిరతకు ఏవిధంగా తోడ్పడుతుంది?—అని లోక్ సభలో ఒక సభ్యుడు ప్రశ్నిస్తే లాల్ బహదూర్ స్పష్టమైన జవాబు చెప్పలేదు. నిజానికి అదే ముఖ్యమైన ప్రశ్న. "ప్లెబిసైట్ ఫ్రంటు" నుండి ప్రజా పరిషత్తువరకూ కాశ్మీర్‌లో అన్ని సిద్ధాంతాల రాజకీయపార్టీలూ ఉన్నాయి. అబ్దుల్లా వైఖరి ఏమిటి? బహిరంగంగా ఆయనేమీ చెప్పడం లేదు.

ఐనా—ఒకటి రెండు విషయాలనుబట్టి ఎవరికి తోచిన విధంగా వారు అర్థంచేసుకోవచ్చును. విడుదలయాక తన కార్యక్రమమేమిటనిఅడిగితే, షేక్ అబ్దుల్లాచెప్పిన జవాబు గమనించదగినది. కాశ్మీర్ భవితవ్యం గురించి ప్రజాభిప్రాయం ఎలాఉందో ముందు తెలుసుకుంటానన్నారు. అంతవరకూతానేమీచెప్పలేనన్నారు. దీనిభావమేమి తిరుమలేశ? కాశ్మీర్ భవితవ్యం గురించి తెలుసుకోవలసినదేదోయింకా షేక్ సాహెబ్‌కు ఉందన్న మాట.

షేక్ అబ్దుల్లాను విడుదల చేస్తారనే వార్త పాకిస్తాన్‌లో అందరికీ అత్యంతపంతోషాన్ని కలిగిరచిందట. కాశ్మీర్ విషయంలో ఇండియావాదన ఎంత బలహీనమైనదో తెలుసుకోవడానికి యిదొక తార్కాణమని పాకిస్తానీయులు అంటున్నారట. అక్కడి పాలకవర్గం సంతోషిస్తున్నది. ఏమైతేనేం—ఒక వారంరోజులలో షేక్ సాహెబ్ విడుదల కాబోతున్నారు. అందువల్ల ఉత్పన్నమయే కొత్త సమస్యలేమిటో త్వరలోనే తెలుసుకుంటాము.

అనవసర మధ్యవర్తి

మనకు దేశీయంగానూ, సరిహద్దులలోనూ ఉన్న సమస్యలు యిన్నీ అన్నీ కావు; ఎటుచూసినా సమస్యలే! కాశ్మీర్ తరవాత నాగా రాష్ట్రం ఒక పెద్ద సమస్య. అందులో కలగచేసుకునే దారినపోయే దానయ్యవంటి వ్యక్తి రెవరెండ్ మైకేల్ స్కాట్ అనే బ్రిటిష్ మతాధికారి. నాగా విద్రోహ నాయకుడు ఫిజోకు యీ స్కాట్ ఆత్మీయుడేకాక సంరక్షకుడు కూడా! లండన్‌లో ఫిజోను ఆదుకుని, నాగా రాష్ట్ర వ్యవహారాలలో మొదటినుండీ జోక్యం చేసుకుంటున్నాడు. ఎవరూ కోరకపోయినా (అంటే మన ప్రభుత్వం) మధ్యవర్తిగా తిరుగుతూ హైరాన పడుతున్నాడు.

మళ్ళీ ఆయన హుటాహుటిన లండన్‌నుండి వచ్చి నాగా రాష్ట్రంలోని దిమాపూర్‌లో సాదాత్కరించాడు. అక్కడి పోలిటికల్ చర్చి మతాధికారులు ఆయనను ఆహ్వానించారట. దేనికి? నాగా విద్రోహుల తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి షీలూ అవోతో సంప్రదింపులు జరపడంకోసం! ఆ అధికారం ఆయనకెవరిచ్చారు? ఎవరూ యివ్వలేదు. కాండూరు అక్కిమపతి సామెతగా, తనకు తానే తీసుకున్నాడు. గతంలో యీయన వ్యవహరించినతీరు, చేసుకున్న జోక్యం, మన భారతప్రభుత్వమైతే సహించిందిగాని, ప్రపంచంలో మరి ఏప్రభుత్వమూ ఒక్క క్షణం సహించదు. వెంటనే బహిష్కరించేది. ప్రధాని నెహ్రూ మెత్తగా ఊరుకుంటారు. ఆయనతో సంప్రదింపులు జరుపుతారు.

అంచేత స్కాట్ జోక్యం నానాటికీ ఎక్కువవుతున్నది. ఎలాగైనాసరే విద్రోహి ఫిజోను నాగారాష్ట్రం తీసుకువచ్చి ఒక ముఖ్య స్థానం కల్పించాలని స్కాట్ పట్టుదల. ఇలాంటివాళ్ల జోక్యాన్ని ఎంతకాలం మనంసహించాడం? ఢిల్లీ అనుమతిలేకండా యీయన సరాసరి దిమాపూర్ ఎందుకువెళ్లాడు? ఎలా వెళ్ళనిచ్చారు? నాగా విద్రోహులతరఫునయీ బ్రిటిష్‌మతాధికారి—ప్రభుత్వంతో మధ్యవర్తిత్వం నెరపడమేమిటి? కేంద్రప్రభుత్వం ఎందుకు ఊరుకుంటున్నదో అర్థం కాదు. ఐతే కేంద్రం పోకడలలో చాలాభాగంఅర్థంకాపు.

భారీ విడుతల పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణానికి వేతనం కారణాలు

మధ్యప్రదేశ్ అసెంబ్లీలో మిశ్రా ప్రకటన

భోపాల్, ఏప్రిల్ 2 (పి. టి ఐ)

క్రమశిక్షణా రహితులైన కార్మికులు ఉత్పన్నంచేసిన పరిస్థితి కారణంగా, "ఇక్కడికి సమీపంలో ఉన్న కేంద్రప్రభుత్వాధీనంలోని హెవీ ఎలెక్ట్రికల్ ప్లాంటును, ఈ సంస్థ నిర్వాహకులు మూసివేయవలసి వచ్చిందని, రాష్ట్రప్రభుత్వం శాంతిభద్రతలను చెలరేగిల్పవలసిన అగత్యం ఏర్పడిందని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా చెప్పారు.

ఈ విషయాన్ని గురించి ప్రతిపక్షాల వారు మధ్యప్రదేశ్ అసెంబ్లీలో వది నిరామ తీర్మానాలను ప్రతిపాదించదలచిన సందర్భంలో ముఖ్యమంత్రి పై ప్రకటన చేశారు.

ఈ ప్రతిపాదనలను ప్రవేశ పెట్టడానికి స్పీకరు అనుమతిని నిరాకరించారు. కానీ సభ్యులు 90 నిమిషాల చర్యాలంలో సమ అభిప్రాయాలు నివేదించవచ్చునని స్పీకరు చెప్పారు.

గాంధీసమితి అనేపేరుగలసంస్థసూరు కోట్ల రూపాయలు వ్యయంతో కొనసాగుతున్న ప్రాజెక్టుతో గత మార్చి 18వ తేదీనుండి జరుగుతున్న వ్యవహారాలను గురించి శ్రీ మిశ్రా ప్రస్తావించారు. "మార్చి 24వ తేదీనాడు కార్మికులు వర్క్స్ మేనేజరు కార్యాలయాన్ని రెండు పర్యాయములు చుట్టుముట్టారని "ఆయన చెప్పారు" 26వ తేదీనాడు జనరల్ మేనేజరు ఫ్యాక్టరిని తనిఖీ చేస్తుండగా, కార్మికులు ఆయన చుట్టూముగి క్రమ విరుద్ధంగా ప్రవర్తించి పనికి అంతరాయం కలిగించారు. అంతేగాక ఫ్యాక్టరీలోని సర్వజేషణా సిబ్బందిని తరుచు బెదరించారు.

హెచ్ఎల్ఎల్ కార్మికుల సిబ్బంది ట్రేడు యూనియన్‌తో ఎట్టి సంబంధం లేదని గాంధి సమితి పేర్కొనినప్పటికి, ఈ సంస్థ కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తూ పరిగణపొందడానికి చిరకాలంనుండీ కృషి చేస్తూ ఉందని ముఖ్యమంత్రి చెప్పారు.

ఉత్తర బోర్నియో యువకులకు ఇండోనీషియాలో శిక్షణ

జకార్తా, ఏప్రిల్ 2 (రాయిటర్)

మలేసియాను విజయసంతంగా ఎదుర్కొనేందుకు ఉత్తర బోర్నియోలోని యువకులకు సైనిక శిక్షణయిచ్చే నిమిత్తం ఇండోనీషియా వలంటీర్లను పంపుతూనే వుంటుందని ఇండోనీషియా రక్షణ మంత్రి జనరల్ అబుల్ హారిస్ నసూషన్ నిన్న రక్షణ సెమినార్‌లోని మహాసభలో చెప్పారు. లంటారా అధికార వార్తా సంస్థ ప్రకటించింది.

వలస విభాగం మరోవైపు [illegible] మలేసియా రూపొందిస్తున్నదనీ, అలాంటి పనులపై అరేబియా [illegible] ఉన్నదనీ ఆయన [illegible] వాదనలు [illegible] ఇండోనీషియా విద్యార్థి సంఘసమావేశంలో చెప్పారు.

పరకాలలో జనసంఘ సభ్యుల సత్యాగ్రహం

(ఆంధ్రభూమి విలేకరి)

పరకాల, ఏప్రిల్ 2

ఫ్లాటిరబూరతియజనసంఘసత్యాగ్రహం [illegible] సభ్యులు క్రిందటివారం [illegible] శ్రీయుతులు [illegible] లక్ష్యయ్య ప్రభృతుల నాయకత్వం క్రింద [illegible] నాలుగులయిం [illegible] పట్టుకు [illegible] సత్యాగ్రహం చేశారు. పోలీసులు ప్రదర్శన [illegible] అరెస్టు చేసి మిగిలిన వారిని వంపివేశారు.

రాజకీయ పర్యావలోకనం

అతివాద కమ్యూనిస్టుల రహస్య కరపత్రం

కమ్యూనిస్టు పార్టీ చీలికలపై యీ శీర్షికక్రింద రోన్నీ వ్యాసాలను భవదీయుడు వ్రాశారా, అసలు కరపత్రవాదే బయట పెట్టుకున్నారు. కాంగ్రెస్ 1924 లో బ్రిటిష్ అధికారులకు వ్రాసిన పత్రాల ఆధారంతో అడిగిన పార్టీ సుడిగెంటవేయుటకు ప్రయత్నాలు ఒకవైపు జరుగుతుంటే, రెండవ వైపున యీ అతివాదులని పిలువబడే వారి రాజకీయ జీవితాలు నిష్కల్మషమైన వేమి కావని వారి కపటాలను మితవాదులు బైటపెడుతున్నారు. ఈ సందర్భంలో అతివాద నాయకులలో ఒకరైన ముజఫర్ అహమ్మద్ (పశ్చిమ బెంగాల్) పద్దారవేసిన కాలంనుండి ప్రభుత్వ ఏజంటని. అందుకు ఆధారములు పున్నవని మితవాదుల గుసగుసలు అయితే, డాంగే ఇంగ్లీషు వారి ఏజంటుకాకుండా పెకింగ్ రేడియో ఆరోపించినట్లు భారత ప్రభుత్వ ఏజంటుకూడానని, ఆ విషయాలుకూడా త్వరలో చీకిచెక్కి స్తామని అతివాదులంటున్నారు.

అది ఇలావుండగా, మరో విచిత్ర సంఘటన జరిగింది. పెకింగ్ పద్రమవబడే ఎనవ పున్నయ్య, సుర్జీత్‌సింగ్ పి. రామమూర్తి (కమ్యూనిస్టుపార్టి కార్యవర్గ సభ్యులు) ఒకలిని రామన్న పార్టీ మహాసభముందు చర్చకై ప్రవేశపెట్టదలచుకొన్న అతివాదముతో ముసాయిదాను తయారుచేసి—దానిని ముందు తమగ్రూపులో సమ్మతస్తులనుకొన్న వారికి మాత్రమే రహస్యంగాపంచి, అభిప్రాయాలను సేకరించను ప్రయత్నించారు.

కాని ఏరాజకీయము తారహస్యాలూ యీదళలో రహస్యంగా వుంచడం అసాధ్యం. అన్నిపార్టీలవారికి అండర్ గ్రౌండ్ మిత్రులున్నారు. పెకింగ్‌వర్గం అతిరహస్యంగా సర్క్యులేట్ చేసిన డాక్యుమెంటు, కాపీ ఒకటి "నేషనల్ మార్క్సిస్టు అసోసియేషన్" వారికిలభించింది (దీని బ్రాంచి ఆంధ్రాలో కూడా వున్నది. మార్క్సిజం-కమ్యూనిజం-దాని విద్రోహ పాత్రపై తీవ్రమైన ఇంటలెక్చ్యుయల్ రిసర్చి చేయుటకు ఏర్పాటయిన కొంతమంది ఇంటలెక్చ్యుయల్స్ పెట్టుకొన్న అసోసియేషన్ ఇది. ఆంధ్రాప్రాంచి తెలుగులో "నవయుగ" అనే మాస పత్రికను ప్రచురిస్తున్నారు కమ్యూనిస్టు ప్రపంచ సమస్యలపై యీ పత్రిక అధారిటీగా చర్చిస్తుంటుంది) అది సలుబది పేజీల ఇంగ్లీషు పైపులో వుంది. దాన్ని నేషనల్ మార్క్సిస్టు అసోసియేషన్ వారు క్లుప్తీకరించి 20 పేజీలలోకి అచ్చువేశారు అలా అరహస్య డాక్యుమెంటు బహిరంగమైపోయింది. దానితో బాధ కలిగిన ఎనవ పున్నయ్య ఢిల్లీలోపత్రికా విలేఖరుల సభ జరిపి డాక్యుమెంటు నిజమేకాని ఢానినిభచ్చటచ్చటామార్పు చేసి-మమ్ములను పేరస్తులుగా చిత్రించను వేదనలో మార్క్సిస్టులు ప్రయత్నించారు అని చెప్పారు. రెండవ రోజు నేషనల్ మార్క్సిస్టు ప్రతినిధి వత్రికా ప్రతినిధుల సభ జరిపి "డాక్యుమెంటులో ఒక్క మాటను సవరించలేదు మా కేకాకుండా కేంద్ర ప్రభుత్వ హోమ్ డిపార్టుమెంటుకు, డాంగేముసాకు కూడా కాపీలు దొరికినాయి కాబాలంటే మాకందినకాపీని తక్కిన వాటితోపోల్చిచూడవచ్చు. అంతే గాకుండా బసవ పున్నయ్య మాడాక్యుమెంటు నిజమయినదో కాదో కోర్టుకు పోదలిస్తే అందుకుమేము ఆయన్నుఅభినందిస్తాము. కోర్టులో ఇంకనేక సంగతులు బయట పెట్టను. అవకాశంకలుగుతుంది" అని సవాల్ చేశారు.

డాంగే బిటిష్-తదితర ప్రభుత్వాల ఏజెంటనే విషయమైతే కమ్యూనిస్టు పార్టీలో రేగినగల్లంతు ఉముసాయిదా ముచ్చట్లు మరిపించాయి. ఢిల్లీలోనే కాకుండా ప్రపంచంలో అన్ని ముఖ్య రాజధానులలోనూ విషయజ్ఞులచర్చలు. విమర్శలు, పత్రికల వ్యాఖ్యలు యీ డాక్యుమెంటు పైవినిపిస్తున్నాయి. ఇంత

"క్రిటిక్"

రాదాం తముసకుకారణమైన యీఅతివాదుల డాక్యుమెంటులోని సారాంశమేమిటి? ఆసంగతి కొంచే చాలా పేజీలు కావలసి వస్తుంది. కావున ఆ డాక్యుమెంటులోని అతిముఖ్యమైనవిషయాలు మాత్రమే యిక్కడ ఉదహరిస్తాను. భారత కమ్యూనిస్టులలో బలమైనవర్గం ఎలా ఆలోచిస్తుందో ఈ ఆలోచనల ఫలితాలు దేనికి దారితీస్తాయో చదువరులు వూహించుకోవచ్చు.

పెకింగ్ వర్గం సర్క్యులేట్ చేసిన ముసాయిదాకు పీఠిక వ్రాయబడింది దానిపై శ్రీ బసవ పున్నయ్య, సుర్జీత్ సింగ్, రామమూర్తుల సంతకాలు వున్నాయి.

పీఠికలో "కేంద్ర కార్యవర్గంలో మన వర్గంతో ఏకీభవించే వారందరి అంగీకారంతో యీ ముసాయిదా రచయారు చేశాము డాంగే ముతావాదనతో యీ ముసాయిదా తీవ్రంగా వ్యతిరేకిస్తుంది దీనిని తీవ్రంగా చర్చించమని కోరుతున్నాము. దీన్ని అతి ముఖ్యమైనమన వరీయులు 250మందికి మాత్రమే పంపుతున్నాము. మార్చి నెలాఖరులో మీరుచదివి మీ అభిప్రాయాలు పంపితే తర్వాత దీన్ని పార్టీముందు పెంచుతాము ఇది అతి ముఖ్యమైన ముసాయిదా కావున, దీనిని డాంగే ముఠావుగాని, లేక ప్రభుత్వ ఏజంట్లుగాని, పొరపాటుకికి అందకుండా అతిరహస్యంగా దీన్నిచదివి, చర్చించి, అభిప్రాయాలు పంపించాలి" అని చెప్పబడింది (15-2-64 న్యూఢిల్లీ)

తర్వాత ముసాయిదాప్రారంభమవుతుంది కమ్యూనిస్టు రచనలలో పరిపాటి అయిన చర్వితచరణ పరజాలం, అప్రధానమైన వివరణ. చిత్రణలు మినహాయించి అతిముఖ్యమైన విషయాలపై వ్రాస్తాను. ప్రపంచంలో సాగిన విప్లవాలు, వాటి స్వభావంపై సుదీర్ఘంగా చెప్పుకూ "బూర్జువావర్గం సాగించిన ఏ విప్లవమూ పరిపూర్ణ విప్లవం కాలేదు అధికారం వచ్చిన తర్వాత సామ్రాజ్యవాదంతో జాతీయ బూర్జువావర్గం కలిసిపోతుంది. భారత దేశంలో జరిగింపే అది" అని వివరించి కాంగ్రెస్ ప్రభుత్వ గత 17 సంవత్సరాలుగా చేసినపనులు, దాని దేశ విదేశాంగ పాలసీలు, ప్రణాళికలూ వరుసగా దాని స్వభావమును వెల్లడించుతాయి. అని చెప్పినారు. "కొన్ని జ్యాంకులను స్వాధీనం చేసుకోవడం, అనేక కార్పొరేషన్లు సృష్టించడం వగైరా అంతా బలమైన పెట్టుబడిదారీ వర్గాన్ని దేశంలో సృష్టించుటకు జరిగిన ప్రయత్నం మాత్రమే. ఎందుకంటే కొంత ఆర్థిక వ్యవస్థ నిర్మాణం పేరుతో అమెరికా, బ్రిటన్, పశ్చిమజర్మనీ పెట్టుబడిని దిగుమతి చేసుకొన్నారు. 1962 అంతంనాటికి సామ్రాజ్య వాదులనుండి 2,220 కోట్ల రూపాయలుఅప్పుచేశారు. (320 కోట్ల రూపాయల వుచితగ్రాంట్లు కలిపి) కాని అదేకాలంలో రష్యా వదితర సోషలిస్టు శిబిరదేశాలు 455 కోట్ల రూపాయలు ఇస్తామంటే, అందులో 135 కోట్లు మాత్రమే తీసుకొన్నారు. అవికూడా సామ్రాజ్యవాదుల ఆర్థిక పురిత్రాడును దేశం మెడకువేశారు.

"భూస్వామ్య సంస్కరణవిషయంలో మరింత ఘోరంగా ప్రవర్తించారు. భూస్వామ్య వ్యవస్థను ధనిక రైతులు గుత్తగా రూపొందించే చట్టాలు చెయ్యడంమినహాఇరిగిందేమీలేదు. తుదకు బంజరు భూములు సహితం రాజకీయ వాదులపేరుతో తమ వర్గానికి, ఉత్పత్తిని అధికం చెయ్యాలనే పేరుతో ధనిక రైతులకే కట్టబెట్టారు. "విదేశాంగ విధానంలో అమెరికా ఆయుధాలకు దాసోహవద్ధతిని చేపట్టింది. మలయాలో విప్లవాన్ని అణచివెయ్యడానికి ఇండోనేషియా ప్రభుత్వం గూర్ఖాలను నిక్కులను సైన్యంలోకి తీసుకొనుటకు అంగీకరించింది. ప్రెంచి సామ్రాజ్యవాదులు ఉత్తర వియత్‌నామ్‌విప్లవాన్ని అణచివెయ్యడానికి సేనలను ఇండియా గుండా తరలించడానికి అంగీకరించింది. కొరియాలో యుద్ధంచేస్తున్న అమెరికా సేనకు సహాయపడ్డారు. ఐక్యరాజ్య సమితి పేరుతో అమెరికా ప్రపంచజ్యాపితంగా సాగించిన దురాక్రమణలను భారతప్రభుత్వం సమర్థించింది.

[ఇంకా ఉంది]

బి. ఇడి. శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులకు జీతాలు

1963 ఏప్రిల్ నుండి చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వు

హైదరాబాద్, ఏప్రిల్ 2

స్వల్పకాలిక బి. ఇ. డి. కోర్సులో శిక్షణ పొందుతున్న వారందరికి, వారు శాశ్వత ఉద్యోగులైనా, కాకపోయినా వారి స్థానాల్లో కొత్తవారిని నియమించిన సందర్భాలలోనూడా పూర్తి జీతాలు 1963 ఏప్రిల్ 1వ తేదీ నుంచి లెక్కకట్టి చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది.

కోర్సుకు ప్రవేశార్హత కలిగి శిక్షణలో చాలా సవరంగా చేరిన వారికి వారు ఉద్యోగంతో వున్నప్పుడు చెల్లించిన విధంగా పూర్తి జీతాలు చెల్లించాలని, వారిని శిక్షణకు సంపించే పాఠశాల యజమానులు భవిష్యత్తులో బాధిస్థానాలలో ఎవరినీ నియమించరాదని, ప్రభుత్వం స్పష్టంచేసింది.

ఈ నిబంధనను అమలు పరచకపోతే బి.ఇ.డి. శిక్షణలో చేరినవారి స్థానాల్లో నియమితులైన ఉపాధ్యాయుల జీతాలను ప్రభుత్వం గ్రాంటు ఇవ్వదనీ, అర్హత వున్న ఉపాధ్యాయులను స్వల్పకాలిక బి. ఇ. డి. శిక్షణకు పంపడం పాఠశాల యజమానుల పై తిరస్కారాధ్యత అనికూడా ప్రభుత్వం ప్రకటించింది.

బషీర్ బాగ్ బి. ఇ. డి. కళాశాల విభాగ కార్యవర్గం శ్రీ వామన అంజుట్టి అధ్యక్షతను సమావేశమై ఈ నిర్ణయం తీసుకొన్నందుకు ప్రభుత్వానికి అభినందనలు తెలియజేసింది. కళాశాల విద్యార్థుల సంఘం కార్యదర్శి శ్రీ బి. రామనాథం ఈ అభినందన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

వరంగల్ జిల్లా ఉపాధ్యాయ సంఘ సమావేశం

వరంగల్, ఏప్రిల్ 2

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం వరంగల్ జిల్లా శాఖ సమావేశం మార్చి 31 న మండలి అధ్యక్షుడు శ్రీ జి. ముత్తరెడ్డి అధ్యక్షతను జరిగింది. కార్యదర్శి శ్రీ ఎ. రామ్ సుబ్బారావు వార్షిక నివేదికను సమర్పించారు. మహమ్మద్ అబ్దుల్ జబ్బార్ ఆడిట్ అయిన వార్షిక లెక్కలను సమర్పించారు.

హనుమకొండ సరకలార్జసాధన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి. వెంకటేశ్వరరావు అధ్యక్షతలో 1963-64 సంవత్సరానికి కార్యనిర్వాహక సంఘానికి ఎన్నికలు జరిగినవి.

అధ్యక్షులుగా శ్రీ జి. ముత్తరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ రామ సుబ్బారెడ్డి, వి. రామరెడ్డి, కార్యదర్శిగా శ్రీ ఎ. వెంకట నారాయణ యాదవ, సహకార్యదర్శులుగా శ్రీ ఎస్. రంగయ్య, వి. ఇమానుయేల్, ఎన్నికైనారు.

జడ్పీల ప్రధానోపాధ్యాయుల సంఘం సిఫార్సు చేసిన కరువు భత్యం పెంపుదలపట్ల సంఘం నిరసన తెలియజేసింది.

చెరుకు తోటలకు సక్రమ నీటి సరఫరా ఆవశ్యకత

ఎం. రాంగోపాల్ రెడ్డి విజ్ఞప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 2 ఎ.ఎస్.ఎస్.

జానకంపేటలోని సహకార చక్కెర ఫ్యాక్టరి అవసరముల నిమిత్తం సాగుబడి చేసే భూములకు నీటిని సక్రమంగా సరఫరా చేయటానికి, బర్నీపూర్ మసాని చెరువులను నీటితో నింపటానికి ఉత్తరువులను జారీ చేయవలసిన అగత్యాన్ని వివరిస్తూ శాసన సభ్యుడు శ్రీ ఎం. రాంగోపాల్ రెడ్డి (మూసరం) పబ్లిక్ వర్క్స్ మంత్రికి విజ్ఞాపన పత్రం సమర్పించారు.

విజ్ఞాపన పత్రంలో ఆయన యిలా వివరించారు.

"వస్తుతం పాసుబండి క్రింద ఉన్న ప్రాంతం ఆయకట్టు క్రింద చేరింది. కేవి న్యూ అధికారులు బర్నీపూర్ గ్రామాని కైబంది నిర్ణయించారు. దురదృష్ట వశాత్తు ఈ సంవత్సరం కాలువలలో నీటినరఫరాసక్రమంగాలేదు చెరువులను నీటితో నింప లేదు. కాలువలకు నీటిని సక్రమంగా సరఫరా చేయనందువల్ల చెరువులలో నీటి సమృద్ధిగా లేనందువల్ల ప్రస్తుతం మంచి స్థితిలోను చెరుకుపైరు నష్టపడ ప్రమాదం వుంది. ఇందువల్ల సహకార చక్కెర ఫ్యాక్టరికి చెరుకు సరఫరాలో కొరతవర్షదటం మాత్రమే గాక, చక్కెర ఉత్పత్తి ప్రమాణానికి కూడాఅపారమైన నష్టం కలుగుతుంది. సహకార చక్కెర ఫ్యాక్టరికి చెరకును సరఫరా చేయటానికి రైతులుతమప్రాంతములోని భూములన్నిటిని సుస్తుగు తీసుకున్నారు. వ్యవసాయోత్పత్తిని పెంచడానికి రైతులు రుణములు, ఎరువులు తీసుకున్నారు. కష్టతరమైన బాహుపరిస్థితులలోనైనా పని చేసుకుంటున్నారు. అందువల్ల అధికారులు తక్షణ చర్యలు తీసుకుని సక్రమంగా అమలు పరచవలసిన అగత్యాన్ని గురించి బ్లాకుడెవలప్‌మెంట్ అధికారి, జిల్లా వ్యవసాయశాఖాధికారి ఉపన్యసించారు అటు తరువాత బుర్రకథ, ఫిలిం ప్రదర్శనం ఏర్పాటు చేశారు.

ప్రత్యేక ఉక్కు పరికరాల ఫ్యాక్టరీ స్థాపనకు ఫ్రాన్స్ సహాయం

పారిస్, ఏప్రిల్ 2 (ఎ యస్.పి)

భారతదేశంలో సంవత్సరానికి 40 వేల డన్నుల ప్రత్యేకమైన ఉక్కు పరికరాలు ఉత్పత్తిచేసే ఒక ఫ్యాక్టరీని నెలకొల్పడానికి ఆర్థికంగా లాభకరంగా వుంటుందేమో పరిశీలించేందుకు ఫ్రాన్స్‌నుచెందిన 'సైడెక్సోర్ట్' అనే ఉక్కు పరిశ్రమల వర్గానికి, భారత దేశానికి చెందిన మిర్జా గ్వాలియర్ కంపెనీ ఆఫ్ ఇండియాకు మధ్య ఒక ఒప్పందంపై సంతకాలు జరిగినట్లు ఒక ప్రకటన వెలువడింది.

ఈ ఒప్పందం మేరకు ప్రయివేటు రంగంలోని భారత ఉక్కు పరిశ్రమకు ఫ్రాన్స్ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందజేస్తుందని ఈ ప్రకటనలోవుంది.

శ్రీ సంజీవయ్య ప్రసంగం

(1వ పేజీ తరువాయి)

సమగ్రమైన చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.

కార్మికులకుఅధిక వేతనాలు ఇవ్వడం ధరలు పెరగడానికి దారితీస్తున్నదని యజమానుల వాదనను ప్రస్తావిస్తూ పెక్కు కారణాలవల్ల ధరలు, ఉత్పత్తి వ్యయం అధికమయాయని ఆయన అన్నారు. మొత్తం ఉత్పత్తి వ్యయంలో వేతనాల క్రింద వ్యయమవుతున్న ధనం వాస్తవంగా తగ్గుతున్నట్టు పరిశీలనలో తేలిసదని శ్రీ సంజీవయ్య అన్నారు.

కొరారి నైరాశ్యం

చైనా పాకిస్తాన్‌లు ప్రమాదకరంగా తయారైన సమయంలోనే సమ్మెలు చేయాలని రెచ్చగొట్టడం అధికమవుతున్నదని అఖిల భారత పరిశ్రమల యజమానుల సంఘాధ్యక్షుడు శ్రీ. డి. యస్. కొరారి నేడు ఇక్కడ అన్నారు

ఇటువంటి క్లిష్టసమయంలోనే రక్షణ పరికరాల పరిశ్రమలలో కూడా అశాంతి ప్రబలుతున్నదని సంఘ 31 వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు.

ధరలను స్థిరీకరించాలనే సూత్రంపై నిరశన దీక్షలూ, ప్రదర్శనలనూ నిర్వహిస్తున్నారని, వాటివల్ల ఉత్పత్తి తగ్గి తద్వారా ధరలు మరింత పెరుగుతాయే తప్ప తగ్గవని ఆయన అన్నారు.

ధరలు పెరగడానికి ఉత్పత్తి తగ్గడమే కారణమని చౌకధర డిపోలనుపర్చాటు చేసినంత మాత్రాన ప్రయోజనం లేదని ఆయన అన్నారు.

వేతనాల పట్ల తమ విధానం, ఆర్థికాభివృద్ధికి అనుగుణంగా ఉంటుందని ఆయన అన్నారు.

ఉన్నత జీవనప్రమాణాలు కొనసాగించేందుకు వీలుగా కార్మికులకు వేతనాలుఇవ్వవలసిన ఆవశ్యకతనుదృష్టిలో పెట్టుకొన్నప్పటికీ: ఉత్పత్తి పెరుగుదల దామాషాపై వేతనాలు అధికం చేయాలనే ప్రాతిపదికపై వేతనాలపట్ల యజమానులు తమ విధానాన్ని రూపొందించుకోవడం అవసరమని ఆయనఅన్నారు

ఆధునిక పద్ధతులలో పరిశ్రమలను తీర్చిదిద్దే కార్యక్రమాన్ని నిర్వహించడంలో కార్మికుల సహకారం లభించడం లేదని ఆయనఅన్నారు.

మిగులు లాభాలలో 60శాతం బోనస్ క్రింద చెల్లించే పక్షంలో పరిశ్రమలను అభివృద్ధి పరచడానికి నిధులు ఎక్కువగా మిగలవని ఆయనఅన్నారు.

అదనంగా సెలవులు మంజూరుచేయాలనే

పాక్ హెలికాప్టర్ గగనసీమాతిక్రమణ వార్త నిజంకాదట

లోక్‌సభలో రక్షణ మంత్రి ఖండన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

ఒక పాకిస్తానీ హెలికాప్టర్ మరొక డకోటా గతవారం భారత గగనసీమ నతిక్రమించాయన్న వత్రికా వార్తలు నిజంకాదని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోకసభలో ఖండించారు.

శ్రీ రాజేంద్రనాథ్ బారువా ఇంకా ఇతరులు ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ నోటీసుకు సమాధానమిస్తూ రక్షణమంత్రి పై ప్రకటనచేశారు.

మార్చి 28న ఒక పాక్ హెలికాప్టర్ త్రిపురాలోని దరమ్‌నగర్ సబ్‌డివిజన్‌కు చెందిన హాఫ్‌హాంగ్ -చిరా ప్రాంతంలో అరుమైళ్ళు భారత గగనసీమలోనికి కొచ్చుకొని వచ్చిందని, దక్షిణత్రిపురాలోకూడా ఒక డకోటా భారతగగన సీమాతిక్రమణ చేసిందని తెలిపేవార్తను ప్రభుత్వం చూచిందని, వైమానిక శాఖ ప్రధాన కార్యాలయానికి అట్టి సమాచారమేదీ అందలేదని, ఏప్రిల్ ఒకటవతేదీనమాత్రం పాకిస్తాన్‌డకోటా కన్పించిందని త్రిపురా పరిపాలనా తంత్ర వర్తమానం పంపిందని అయితే భారత గగనసీమాతిక్రమణంచేయలేదని రక్షణమంత్రి అన్నారు.

శ్రీ యల్. యం. సింఘ్వీ అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ గగన సీమాతిక్రమణ సంఘటన లేవైనా జరిగితే త్రిపురా పరిపాలనా వ్యవస్థ ఈస్టర్న్ కమాండ్‌కు తెలుపుతుందని, ఈస్టర్న్ కమాండ్ ప్రధాన కార్యస్థానానికి తెలియజేస్తుందని శ్రీ చవాన్ వివరించారు.

స్వామి రామేశ్వరానంద "మన ప్రాంతంలోకి అక్రమంగా చొచ్చుకు వచ్చిన విమానాన్ని తిరిగి వెళ్లిపోనివ్వడం జరగదు"-అని ప్రభుత్వంకచ్చితంగా చెప్పగలుగడానికి ఎంతకాలం పడుతుంది? అని అడిగారు.

ఈ ప్రాంతంలో గగనసీమాతిక్రమణ జరగకూడా చేయడానికి రేడార్ యంత్రాలను ఉపయోగిస్తారా అని శ్రీ పి. వెంకటసుబ్బయ్య ప్రశ్నించారు. శ్రీ చవాన్ ఆ ప్రశ్నకు "లేదు" అని జవాబు చెప్పారు

పత్రికలలో పడ్డవార్త అసత్యమైనదైతే వెంటనే ఎందుకు ఖండించలేదని శ్రీ జస్వంత్ మెహతా అడిగారు.

శ్రీ చవాన్:- కొన్ని సందర్భాలలో అదనపు సమాచారం కోసం మేము ఎదురు చూడవలసి ఉంటుంది.

ఇట్టి సమాచారం తెలియగానే ఆ వార్తలు నిజమైనదీ కానిదీ వెంటనే దర్యాప్తు జరపవలసిందిగా రాష్ట్రప్రభుత్వాలను కోరాలన్న స్పీకర్ అభిప్రాయంతో తాను ఏకీభవిస్తున్నానని రక్షణ మంత్రి అన్నారు.

ప్లాస్టిక్ బంగళా

అమ్‌స్టర్డామ్, ఏప్రిల్ 2

ఆమస్టర్‌డాంలోని ఫోకర్ విమానాల కంపెనీవారు ప్లాస్టిక్ బంగళా నమూనాను తయారు చేశారు దీని ఖరీదు 20 000 ఎఫ్ ఎల్ ఇతర పరిశ్రమల వారికి దీనిపట్ల అభిరుచుట్టించాలని వీరు ప్రయత్నిస్తున్నారు ఈ ప్లాస్టిక్ భవనంలో ఒక హాలు, మూడు వడక గదులు, ఒక వంటగది, ఒక స్నానాలగది వున్నాయి.

మద్రాసు హార్బర్‌లో యెద్దుబండవారి సమ్మె

మద్రాసు, ఏప్రిల్ 2 (పిటిఐ)

మద్రాసు హార్బరునుండి సరుకులను రవాణా చేయటానికి వినియోగించబడుతున్న ఎద్దులబండ్లకు ట్రక్కుల సంఖ్యను క్రమేపీ తగ్గించాలనే పోర్టుట్రస్టు అధికారుల విధానానికి అసమ్మతిని తెలుపుతూ నిన్న మద్రాసు హార్బరులో 500 ట్రక్ యజమానులు సమ్మె జరిపారు ట్రక్ యజమానుల, డ్రైవర్ల నిర్ణయాన్ని పురస్కరించుకొని ఈ సమ్మె జరిగింది.

1960వ సంవత్సరంలో పోర్టుట్రస్టు అధికారులు. ట్రక్ యజమానులతో జరిపిన చర్చల ఫలితంగా ట్రక్‌ల సంఖ్య క్రమేపి తగ్గించబడింది.

ధరల పెరుగుదలను కంట్రోళ్లుఅరికట్టజాలవు

వాణిజ్య పారిశ్రామిక ఛేంబరు సమావేశంలో రామాచార్ వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ ఏప్రిల్ 1

విద్యుత్సరఫరా కొరతదీగు మతి నిర్బంధములు అధికమైనటారిఫ్ రేట్లు మొదలైన కారణాలవల్ల పారిశ్రామిక వేత్తలు పలువిధములైన కష్టాలకు గురౌతున్నారు కాగారాష్ట్రంలోని పరిశ్రమలలో 20 నుండి 25 శాతంవరకే వినియోగిపడుతున్నాయని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్ రామాచార్ మొన్న సాయంత్రం ఇక్కడ చెప్పారు

"సంఖ్యా బాహుళ్యంలో ఉన్న చట్టములు, నిబంధనల దృష్ట్యా పురోగామి దృక్పథం కష్టసాధ్యం అౌతూందని ఆయన అన్నారు

స్థానిక వాణిజ్య పారిశ్రామిక ఛేంబరు మొన్నసాయంత్రం బియ్యం మిల్లుయజమానుల సభం హోటలో ఆయన గౌరవార్థం ఏర్పాటు చేసిన సభలో శ్రీ రామాచార్ ఉపన్యసిస్తూ "పరిశ్రమలు ఎదుర్కొంటున్న ప్రభుత్వం వివిధ సమస్యలను వాస్తవిక దృష్టితో పరిశీలించి రాష్ట్రంలో పరిశ్రమలు సత్వరాభివృద్ధి జెందటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు

ఆహారధాన్యాల ధరల పెరుగుదలను గురించి శ్రీరామాచార్ ప్రస్తావిస్తూ కంట్రోళ్లు ఈసమస్యను పరిష్కరించలేవన్నారు ధరల పెరుగుదలను అరికట్టటానికి ఉత్పత్తి సాయిని అధికతరం చేయాలని ఆయన చెప్పారు. కేంద్ర బడ్జెటులోనికొన్ని అంశాలు ఆయన ప్రశంసించారు

ఈ సమావేశానికి శ్రీపసుపులేటి వెంకట సుబ్బారావు అధ్యక్షత వహించారు. ప్రారంభంలో ఛేంబరుసభ్యులు వివిధ సమస్యలను గురించి విడివిడిగా చర్చలు జరిపి, వాణిజ్య వర్గాల వారి కష్టములను ప్రభుత్వానికి నివేదించాలని శ్రీ రామాచార్‌ను కోరారు. ఈ సందర్భంలో శ్రీఎస్. ఆంజనేయులు వంతులు శ్రీజి. లక్ష్మణస్వామి వివిధ సమస్యలను గురించి ప్రసంగించారు.

కార్మిక నాయకుని రాజీనామా

హైదరాబాద్, ఏప్రిల్ 2

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్త్‌శాఖ, ఆస్పత్రుల ఉద్యోగుల సంఘం (ఐఎన్‌టియుసి) కార్యదర్శి శ్రీ జి కాశీరామ్ తమ పదవికి రాజీనామాయిచ్చి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎ ఐ. టి యు సి)లో చేరినట్లు ఒక ప్రకటన చేశారు.

మార్చినెలాఖరువరకు వచ్చిన శరణార్థుల సంఖ్య 2 లక్షలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 1

తూర్పుపాకిస్తాన్ నుండి భారతదేశానికి, మార్చి 29 వ తేదీవరకు, సుమారు 2 లక్షల మంది వ్యక్తులు వలస వచ్చారని, పనులు గృహావసతి, పునరావాస సౌకర్యాల మంత్రిత్వశాఖ నివేదికలో పేర్కొన్నారు

1963-64 సంవత్సరపు వార్షిక నివేదికకు అనుబంధంగా జారీచేసిన యీ నివేదికలో వివరాలను పొందిన విధంగా యిచ్చారు.

పశ్చిమ బెంగాల్ 100000 అస్సాం గారోకొండలు 75 000, త్రిపుర 20,000, ఇతరజిల్లాలు 5000

తూర్పుపాకిస్తాన్ నుండి సగటున రోజుకు 5 వేలమంది భారతదేశానికి వలస వస్తున్నారని ఆనివేదికలో పేర్కొన్నారు.

కాందిశీకులకు వసతి కల్పించటానికి పశ్చిమ బెంగాల్‌లో ఏమాత్రం అవకాశం లేనందువల్ల ప్రభుత్వంనుండి పునరావాస సహాయాన్ని కోరేకాందిశకులందర్నీ, పశ్చిమ బెంగాల్ చేరిన వెంటనే రాయపూర్ సమీపంలో నిమానా శిబిరాలకు చేర్చటం జరిగింది మార్చి29 తేదీవరకు 50వేల మంది కాందిశీకులను పశ్చిమ బెంగాల్ నుండి మానా శిబిరాలకు తీసుకు వెళ్ళటం జరిగింది ప్రస్తుతం త్రిపురలోఉండి పునరావాస సౌకర్యాలను కోరినవారందర్నీ బీహార్‌లో కొత్తగా ప్రారంభించిన శిబిరాలకు చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది "అనిఆనివేదికలో పేర్కొన్నారు.

ఈ సమస్య మరి శీఘ్రరూపందాలుస్తున్నందువల్ల, తమతమ రాష్ట్రాలలో శరణార్థులకు వసతి కల్పించడానికి ఒకకోటాను అంగీకరించవలసిందిగా మధ్యప్రదేశ్, ఒరిస్సా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, మైసూర్, బీహార్, ఉత్తరప్రదేశ్ గుజరాత్, మద్రాస్ ప్రభుత్వాలను కోరటం జరిగింది ఈ కోర్కెను పురస్కరించుకుని 69 వేల కుటుంబాలకు వసతికల్పించటానికి, మహారాష్ట్ర మధ్యప్రదేశ్, బీహార్, మద్రాస్ రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించాయని కూడా ఆ నివేదికలో పేర్కొన్నారు.

ఇండియా పాకిస్తాన్లతో ఇరాక్ వాణిజ్యాభివృద్ధి అవకాశాలు మెరుగు

బాగ్దాద్ ఏప్రిల్ 2

ఇండియా, పాకిస్తాన్‌లతో తాను ఇటీవలచేసిన పర్యటన ఫలితంగా ఆ రెండు దేశాలతో ఇరాక్ వాణిజ్యాభివృద్ధికి దోహదం చేకూర గలదని ఇరాక్ ప్రెసిడెంట్ ఆరిఫ్ నిన్న ఇక్కడ ఇరాక్ వార్తా సంస్థకు జారీచేసిన ప్రకటనలో పేర్కొన్నారు

ఇండియా, పాకిస్తాన్ల నాయకులతో తాను జరిపిన చర్చలతో అరబ్ దేశాలకు సంబంధించిన వివిధ సమస్యలపై తమ దృక్పథాన్ని వివరించినట్టు ఆయన తెలియజేశారు

ఇటీవల జరిగిన అరబ్ శిఖరాగ్రసభ ఆమోదించిన తీర్మానాలను వివరించిన తరువాత తమ సమస్యలపట్ల రెండు దేశాలలోకూడా సానుభూతి కనిపించినదనికూడా ప్రసిడెంట్ ఆరిఫ్ అన్నారు. ఇతర అరబ్ దేశాలనుండి కూడా ఇండియా పాకిస్తాన్ దేశాలకు వెళ్లడం ప్రయోజనకరంగా ఉండగలదని ఆయన అభిప్రాయ పడ్డారు

విశాఖపట్నం రేవులో విద్యుచ్ఛక్తి సరఫరా సక్రమంగా లేక ప్రజల ఇబ్బందులు

(ఆంధ్రభూమివిలేఖరి)

విశాఖపట్నం, ఏప్రిల్ 2

ఇక్కడ రాత్రులలో మాటి మాటికి విద్యుత్ సరఫరా ఆగిపోతున్నది. ముఖ్యంగా ఆనేకవేలమంది వచ్చే ఆదివారం సంత రోజులలో రాత్రి 6.8 గంటలమధ్య విద్యుత్ సరఫరా ఆగిపోవడం వ్యాపారులలకు కొనుగోలుదారులకు మిక్కిలి అసౌకర్యంగా, చికాకుగా పరిణమిపిస్తున్నదని తెలుస్తున్నది.

ఉదరవ్యాధితో 1తెమం- తూర్పు పాకిస్తాన్ శరణార్థుల మృతి

రాయపూర్, ఏప్రిల్ 2 (పిటిఐ)

గడచిన మూడు రోజులలో ఉదరవ్యాధి లక్షణాలతో రాయపూరు ఐపిలేషన్ ఆస్పత్రిలో చేరిన 18 మంది తూర్పు పాకిస్తాన్ కాందిశీకులు మృతి చెందినట్లు ఆస్పత్రి అధికారులుచెప్పారు

కురుద్ మార్పిడి శిబిరంలోని 63 మంది రోగులను హుటాహుటిని ఆస్పత్రికి తరలించి సాధ్యమైనంత చికిత్స వంతా చేసినట్లు, ఈ వ్యాధి పశ్చిమ బెంగాల్ నుండి దిగుమతి అయినదేనని ఆస్పత్రి అధికారులు చెల్లడించారు.

రాయపూరు జిల్లాలోని రెండు మార్పిడి శిబిరాలకు వస్తున్న అందరు తూర్పు పాకిస్తాన్ కాందిశీకులకు నిర్బంధంగా టీకాలు వేయిస్తున్నట్లు ఈశిబిరాలకు ఇప్పటికి 45వేలమంది కాందిశీకులు వచ్చినట్లు, శిబిరాల స్తోమతకన్న కాందిశీకులు ఎక్కువైనట్లు డివిజనల్ అధికారులు చెప్పారు.

ఈ ఉదర వ్యాధిని నిరోధించేందుకు ఇతరులకు వ్యాపించకుండా చేసేందుకు అవసరమైన అన్ని వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లుకూడా వీరుఅన్నారు.

సత్తెనపల్లిలో సత్యాగ్రహులకు రెండువారాల శిక్ష

సత్తెనపల్లి, ఏప్రిల్ 2

అఖిలపక్ష కార్యాచరణ సమితి ఆధ్వర్యాన మార్చి 6వ తేదీన సత్తెనపల్లి లో సత్యాగ్రహం జరిగిన సందర్భంలో అరెస్టయిన ఆరుగురు కామ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పుతుంబాక వెంకటపతి వగైరా 8 మందికి 7వ తేదీన సత్తెనపల్లి మున్సిఫ్ మేజిస్ట్రేటు వారం రోజులు విడిశిక్ష విధించారు.

26వ తేదీన, 30వ తేదీన పాడులను విచారణ జరిపిన అనంతరం 31వ తీర్పునిచ్చేముందు, మేజిస్ట్రేట్ ఏన్నుల్లు చల్లించవద్దనే నిరాకరాలు చేయమని ప్రభుత్వోద్యోగులను కోరిరకంగా అడ్డగించమని, హామీ యిచ్చినట్లయితే, విడుదల చేస్తానని అడుగగా సత్యాగ్రహులు హామీ యివ్వడానికి నిరాకరించారు. ఆమీదట రెండువారాల సాధారణ శిక్షలు విధించి, సత్తెనపల్లి జైళ్లలో వుంచారు. శిక్షలు పడ్డవారి పెర్లివి: పుతుంబాక వెంకటపతి, వీవుల వెంకటేశ్వర్లు, గడ్డం హనుమంతరావు, పొదిలి తిరువతయ్య, దాపల్లి కృష్ణ, దోకిన యల్లమంద, తిమ్మగుల నాగభూషణం, పల్లమూడి శివరామ కృష్ణయ్య. (స్వ.వి.)

గ్రీస్‌తో సైప్రస్ లీనీకరణ కోసం ఎకూ నినాదాం

స్వాతంత్ర్యోత్సవ సందర్భంగా

నికోసియా, ఏప్రిల్ 2

సైప్రస్ "ఇయోకాది వోత్సవ" సందర్భంగా సైనిక దళాలతోసహా 5000 గ్రీక్ సైప్రియట్లు సమర్పించిన సైనిక వందనాన్ని ప్రెసిడెంట్ మకారియస్ నిన్న స్వీకరించారు.

బ్రిటన్ విధించిన ఆంక్షల కారణంగా ప్రవాసజీవితం గడిపి స్వాతంత్ర్యానంతరం ఆయన తిరిగివచ్చినప్పటి జన సందోహాన్ని నిన్నటి స్వాతంత్ర్యోత్సవాలు గుర్తుకు తెచ్చాయి

సైప్రస్‌గ్రీస్‌లో విలీనం కావాలి" డైఫినిస్. సైప్రస్‌కు తిరిగిరాండి" అన్న నినాదాలురాత్రికిరాత్రిరోడ్లపైన వ్రాశారు

స్వాతంత్ర్యోత్సవ వార్షికోత్సవాలలో పాల్గొనడానికి డైఫినిస్ నిరాకరించారు. "ఇయోకా" రహస్యోద్యమ మాజీనాయకుడు జనరల్ జార్జి శ్రీ. వాస్‌కు మారుపేరు.

టర్కీ దురాక్రమణ విదేశాల దుస్తంత్రాలు సైప్రస్‌ను బెదరించజాలవని, సైప్రస్ గ్రీకులదేనని గ్రీకుదేశంగానే ఉండగలదని పూర్వపు ఇయోకాసంస్థకార్యవర్గసభ్యుడుప్రస్తుత పార్లమెంటు సభ్యుడు నికోస్ కోషిస్ అన్నారు. స్వాతంత్ర్యోత్సవాలు ప్రశాంతంగా జరిగాయని సమితి ప్రతినిధి అన్నారు

దామోదర్‌లోయ నీటిపారుదల పథకం

నిర్వహణబాధ్యత పశ్చిమబెంగాల్ ప్రభుత్వాధీనం

కలకత్తా, ఏప్రిల్ 2 (పి.టి ఐ)

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిన్న లాంఛనప్రాయంగా దామోదర్ లోయ కార్పొరేషన్ నీరుపారుదల పథకం యొక్కనిర్వహణబాధ్యతనుస్వీకరించింది

ప్రస్తుతం దామోదర్ లోయ కార్పొరేషన్ సంస్థలో ఉద్యోగులుగా నున్న 17మంది అసిస్టెంటు ఇంజనీర్లు, 42 మంది ఓవర్సీర్లు తమ పదవులను కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది కాలువల సంరక్షణ, విస్తృతపరచే బాధ్యత వీరి విద్యుక్త విధులుగా నిర్ణయించబడినాయి

వికారాబాదులో విద్యుచ్ఛక్తి సరఫరా సక్రమంగా లేక ప్రజల ఇబ్బందులు

(ఆంధ్రభూమివిలేఖరి)

వికారాబాద్, ఏప్రిల్ 2

ఇక్కడ రాత్రులలో మాటి మాటికి విద్యుత్ సరఫరా ఆగిపోతున్నది. ముఖ్యంగా ఆనేకవేలమంది వచ్చే ఆదివారం సంత రోజులలో రాత్రి 6.8 గంటలమధ్య విద్యుత్ సరఫరా ఆగిపోవడం వ్యాపారులలకు కొనుగొలుదారులకు మిక్కిలి అసౌకర్యంగా, చికాకుగా పరిణమిపిస్తున్నదని తెలుస్తున్నది.

జాతీయ చిహ్నాల గౌరవ రక్షణ చటం చెల్లదనే పిటిషన్ కొట్టివేత

మద్రాస్, ఏప్రిల్ 2 (పిటిఐ)

రాజ్యాంగాన్నికానీ, జాతిపిత విగ్రహాలనులేక బొమ్మలను కానీ, జాతీయ పతాకాన్నికానీ తగులపెట్టడం లేక అవమానం చేయడాన్ని నేరంగా పరిగణించడానికి వీలు కల్పించే జాతీయ చిహ్నాల గౌరవచట్టం (మద్రాస్)చెల్లుతుందని మద్రాస్ హైకోర్టు నిన్న నిర్ణయించింది

భారత రాజ్యాంగంలోని 17వ అధ్యాయి ప్రతిని గత డిసెంబరు 15వ తేదీన తగులపెట్టిన సందర్భంలోతమపై మధురై జిల్లా మెజిస్ట్రేట్ ఈ చట్టంలోని ఐదవ సెక్షన్ ప్రకారంచేసిన ఆరోపణలను కొట్టివేయాలని కోరుతూ ద్రవిడమున్నేట్రకజగం వాయకులిద్దరు సమర్పించిన పిటిషన్‌ను తోసిపుచ్చుతూ హైకోర్టు డివిజన్ బెంచి పైవిధంగా నిర్ణయించింది.

నేషనల్ కాన్ఫరెన్స్ ప్రధాన కార్యదర్శిగా షంషుద్దీన్ నియామకం

శ్రీనగర్, ఏప్రిల్ 1

కాశ్మీర్ లో అధికారంలోఉన్న నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, కాశ్మీర్ మాజీ ప్రధాని శ్రీ షంషుద్దీన్‌ను నియమించారు.

పార్టీలోని పదవీ బాధ్యతలనుండి తనను విడుదలచేయవలసిందిగా, ప్రస్తుతం ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న బక్షీ అబ్దుల్ రషీద్ పార్టీ అధ్యక్షుని కోరినట్టు తెలుస్తోంది.

ప్రధాన కార్యదర్శి పదవిని స్వీకరించవలసిందిగా, శ్రీ షంషుద్దీన్‌ను, పార్టీ అధ్యక్షులు బక్షీ గులామ్ మహమ్మద్ కోరారు.

జీవిత భీమా సంస్థకు మద్రాసు హైకోర్టు మందలింపు

లోక్‌సభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

జీవిత భీమా కార్పొరేషన్ అల్పమైన అనాలోచిత అరోపణలతో క్లైయింట్లను తిరస్కరించకూడదని మద్రాస్ హైకోర్టు యిచ్చిన తీర్పును ఒక సభ్యుడు నేడు లోక్‌సభ దృష్టికి తెల్పారు.

శ్రీ ఎం. పి. మారుర్ కు జవాబిస్తూ ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీపతి శాస్త్రి శేఖర్ నిన్నా కోర్టు తీర్పు సకక్షుల అందగానే జీవితభీమా సంస్థ తనలక్ష్యాలు తెలుపుతుందనీ అప్పుడే సంగతి చూడ వచ్చునని అన్నారు :

ప్లాస్టిక్ లాంతరు దీపాలు

మాస్ట్రిక్ట్, ఏప్రిల్ 2

నెదర్లాండ్స్‌లోని మాస్ట్రిక్ట్‌లో వున్న ఒక ప్లాస్టిక్ కర్మాగారం వారు గృహాలలో పైకప్పులలో బిగించడానికి అనువైన కొత్తరకం ప్లాస్టిక్ లాంతరు దీపాలను కనుగొన్నారు జవులు అమరికతో ఒకటిగా వుంచే వద్దతిని వీనిని కోరిన ఆకారాలలో వీనిని సల్లయి చేస్తారు. అన్ని రకాల వాతావరణాన్నీ ఇవి తట్టుకొనగలవు. గృహాల కప్పులకు సులభంగా వీనిని అమర్చవచ్చు.

పంటకాలువపద్దకొట్లాట: ఇద్దరికి గాయాలు

(ఆంధ్రభూమి విలేఖరి)

నిడుజ్రోలు, ఏప్రిల్ 2

ఇచ్చటికి 4 మైళ్ళదూరంలోఉన్నసంగుపాలెం కోడూరు నుండి, నర్రా సుబ్బారావును రక్తం కారుతున్న గాయాలతోను, నర్రా సత్యనారాయణను స్వల్పమైన గాయాలతోను ఉన్న స్థితిలో చందోలు పోలీసులు ఆదివారం రాత్రి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వచ్చారు.

పంటకాలవ నీటిదగ్గర ఉభయులకు వివాదంవచ్చినట్టుఆవివాదములోకత్తులు కర్రలు ఉపయోగించబడినట్లుమన్నా చెప్పుతున్నారు. ఇంతవరకు అరెస్టులేమీ జరుగలేదు. చందోలు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మహమ్మద్‌నగర్‌లో మాధ్యమిక పాఠశాల వార్షికోత్సవం

మహమ్మద్‌నగర్, ఏప్రిల్ 2

స్థానిక జిల్లాపరిషత్ మాధ్యమిక పాఠశాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 24వ తేదీ ఉదయం ప్రభాతఫేరి, మహాకవందనం అటల పోటీలు జరిగినాయి. సాయంత్రం జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీరామచంద్రారెడ్డి అధ్యక్షతన బహిరంగ సమావేశం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నివేదికను చదివారు. పాఠశాలను అభివృద్ధి చేయవలసిన అగత్యాన్ని గురించి జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు ఉపన్యసించారు. అటలపోటీలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు నిజామాబాద్ జిల్లా పరిషత్తు ఎగ్జిక్యూటివు ఇంజనీరు బహుమతులు వంచిపెట్టారు. రాత్రి వేళ్ళ వివాదకార్యక్రమం ఏర్పాటుచేశారు.

ఇండియా నుండి పెక్కు వస్తువుల కొనుగోలుకు చెకోస్లవేకియా నిర్ణయం

త్వరలోనే రుదేశాల మధ్య ఒప్పందం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (పి టి ఐ)

అన్ని రకాల మేజోళ్ళు, ఉన్ని వస్త్రాలు ఉన్ని, నూలు అండర్ వేర్లు, పెక్కు లక్షల రూపాయల ఖరీదుచేయగల బ్లేడులు మొదలైన వాటిని భారతదేశం నుండి కొనుగోలు చేయడానికై త్వరలో చెకోస్లవేకియా ఒప్పందం కుదుర్చుకొనున్నట్టు చేకోస్లవేకియా ప్రతినిధివర్గ నాయకుడు ఎఫ్. డజినే నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు తెలిపారు

ఈ ప్రతినిధి వర్గం ప్రస్తుతం భారత్ దేశంలో పర్యటిస్తున్నది

రిఫ్రిజిరేటర్లు, పోర్టబుల్ ట్రాన్సిస్టర్లు, ప్లాస్టిక్ చొక్కాగుడ్డలు నూలు కలసిన మిశ్రమ వస్త్రాలు, నిల్కు స్టోర్టువరికరాలు మొదలైన వినియోగ వస్తువులను కొనుగోలుచేసే అవకాశాలను ఆధునాతన బాటిలో తమ ప్రభుత్వం పరిశీలించగలదని ఆయన అన్నారు

భారతదేశంలో తయారవుతున్న ఈ వస్తువులు నాణ్యమైనవని ఆయన అన్నారు. అయితే ప్రపంచ మార్కెట్ సగటుధరకంటె కొన్ని వస్తువుల ధర ఎక్కువగా ఉన్నదని, వాటి ధరలను తగ్గిస్తే తప్పకుండా కొనుగోలు చేయడం కష్టమని ఆయన అన్నారు.

ఇరుదేశాలు కుదుర్చుకొన్న వాణిజ్య ఒప్పందం క్రింద ఈ కొనుగోలు జరుగుతుంది

తమ ప్రతినిధివర్గంలోని ఇద్దరు సభ్యులు కొంతకాలంపాటు ఇక్కడే ఉండి వాడక వస్తువుల కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకొంటారని ఆయన అన్నారు.

భారత్ ఇంజనీరింగ్, వాడక వస్తువుల ప్రదర్శనను వచ్చే సంవత్సరం చెకోస్లవేకియాలో ఏర్పాటు చేయవలసినదిగా కోరామని ఆయన తెలిపారు.

వర్గసంఘర్షణఉత్పత్తిలో పోటీలేకిక్కా

సాహిత్యాలకు వస్తువులు

పెకింగ్ పత్రిక పీపుల్స్‌డైలీ సిద్ధాంతీకరణ

పెకింగు ఏప్రిల్ 2

నాటకరంగంనుండి ఫ్యూడల్ పెట్టుబడిదారీతత్వ ఛాయలను పూర్తిగా తుడిచివేయడం కృశ్చేవ్ ప్రతిపాదించిన "ఆధునిక రివిజనిజం"ను సంపూర్ణంగా వ్యతిరేకించడం చైనీస్ నాటక కళాకారుల విధులంటూ చైనా కామ్యూనిస్టుపార్టీ ప్రధాన పత్రిక "పీపుల్స్ డైలీ" సంపాదకీయ వ్యాసంలో ఆదేశించింది

శ్రామికవర్గ సాహిత్యాన్నీ, విప్లవాత్మక కళ ప్రాధాన్యాన్ని పరిరక్షిస్తూ సామ్రాజ్య వాదాన్ని, అభివృద్ధి నిరోధక శక్తులకు ఆధునిక రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాటంసాగిస్తూ ప్రపంచ ప్రజా విప్లవ పోరాటాన్ని పోత్సహించాలని పీపుల్స్‌డైలీ వ్రాసింది.

గత సంవత్సరం చైనాలో ప్రదర్శించిన 22 ఆధునిక నాటకాలకు, రచయితలకు, నటులకు సాంస్కృతిక వ్యవహారాలమంత్రి షెన్ పెన్ ఇటీవల ఐదు మాసాలు పంచిపెట్టిన నాటి నుండి చైనా పత్రికలలో నాటకరంగం ప్రధానాంశంగా తయారైనది.

వర్గ సంఘర్షణ ఉత్పత్తిలో పోటీ- ఇవి రెండే కళాసాహిత్యాలకు నిలువులని చైనా కమ్యూనిస్టుపార్టీ విద్యా కళారంగాల నిపుణుడు లీటింగు యీసిద్ధాంతీకరించారు.

స్వామి కేశవయ్యజీ బెంగుళూరు పర్యటన

బెంగుళూరు, ఏప్రిల్ 2

శ్రీ సాయిబాబా భక్తుడు స్వామి కేశవయ్యజీ కాఫీబోర్డు అధ్యక్షుడు శ్రీ హెచ్. సీతారామరెడ్డి ఆహ్వానాన్ని పురస్కరించుకొని మార్చి 22 న బెంగుళూరు వెళ్ళి, మార్చి 23వ తేదీ వరకు అక్కడ గడిపారు. బెంగుళూరులో హెచ్. ఎం. టి. కాలనీ అధ్యక్షుడు శ్రీ బి. వెంకటేశ్వరరావు (ఎస్ఇఇ) విద్యాశాఖ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ శ్రీ కె. కిష్టయ్య, వ్యవసాయశాఖ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ శ్రీ అబ్దుల్ గని, పశువైద్యశాఖ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ శ్రీయుతులు పాయిరెడ్డి. ఎం. కృష్ణారెడ్డి, ఎస్. రాధాకృష్ణరావు, ఎస్. అమృతరావు, వి. వెంకటేశ్వరరావు గ్రామ సహాయకులకు వివరించారు.

గ్రామీణ వలంటీర్ దళంవారు గ్రామ సహాయకులు కలిసి 200 అడుగుల మురుగు నీటి కాలువను త్రవ్వడం గ్రామంలోని వీధులను మరామతు చేయడం ద్వారా 500 రూపాయల విలువ చేసే శ్రమదానం చేశారు.

కానమనూరులో గ్రామసహాయక శిక్షణ శిబిరం నిర్వహణ

దేవరకొండ ఏప్రిల్ 2

పంచాయితీ సమితి ఆధ్వర్యాన కానమనూరు గ్రామంలో మార్చి 18 నుండి మూడు రోజులపాటు గ్రామ సహాయకుల శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి శ్రీ బాల్ రెడ్డి అధ్యక్షతను జరిగిన సభలో శ్రీ చంద్రశేఖర్ ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ వి. వెంకటేశ్వరరావు (ఎస్ఇఇ) విద్యాశాఖ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ శ్రీ కె. కిష్టయ్య, వ్యవసాయశాఖ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ శ్రీ అబ్దుల్ గని, పశువైద్యశాఖ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ శ్రీయుతులు పాయిరెడ్డి. ఎం. కృష్ణారెడ్డి, ఎస్. రాధాకృష్ణరావు, ఎస్. అమృతరావు, వి. వెంకటేశ్వరరావు గ్రామ సహాయకులకు వివరించారు.

గ్రామీణ వలంటీర్ దళంవారు గ్రామ సహాయకులు కలిసి 200 అడుగుల మురుగు నీటి కాలువను త్రవ్వడం గ్రామంలోని వీధులను మరామతు చేయడం ద్వారా 500 రూపాయల విలువ చేసే శ్రమదానం చేశారు.

దేవరకొండ సమితిలో కుటుంబనియంత్రణ గోష్ఠి

దేవరకొండ, ఏప్రిల్ 2

మార్చి 22 నుంచి మూడు రోజులపాటు పంచాయితీ సమితి కుటుంబ నియంత్రణ గోష్ఠిని ఏర్పాటు చేసింది. 31 గ్రామపంచాయితీలనుంచి 62 మంది ఈ గోష్ఠిలో పాల్గొన్నారు.

ఈ గోష్ఠికి జిల్లా వైద్య శాఖాధికారి శ్రీ అబ్దుల్ కలామ్ సిద్దిక్ అధ్యక్షతను జరిగిన సభలో సమితి సభ్యురాలు శ్రీమతి జయలక్ష్మి దేవమ్మ ప్రారంభోత్సవం చేశారు. మొదటి రోజు సభలో జిల్లా ఆరోగ్య శాఖాధికారి శ్రీ విజయ మోహన్ రెడ్డి కుటుంబ నియంత్రణకు సంబంధించిన సాంకేతిక విషయాలు వివరించారు.

రెండవ రోజు సభకు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ సి. కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

మూడవ రోజు శ్రీ కె. ఆర్ రెడ్డి గోష్ఠిలో జరిగిన చర్చలను సమీక్షించి, గోష్ఠిలో నేర్చుకున్న విషయాలను ప్రజలలో వ్యాప్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. డాక్టర్ కృష్ణసాంగ్యం, బి.డి.ఓ శ్రీ వి. చంద్రారావు కూడా ప్రసంగించారు.

గుంటూరులో సంవాదసభ

గుంటూరు, ఏప్రిల్ 2

ప్రముఖ రచయిత అయిన శ్రీ. అవసరాల సూర్యారావు పిలిం డిస్ట్రిబ్యూటింగ్ సంస్థ పూర్ణా పిక్చర్స్ అధిపతి శ్రీజి.వి. సుంగరాజు మృతికి జ్ఞాపకార్థ సమితి సభ్యులు సంవా

నైవేలీలిగ్నైటు గనులలో ఉత్పత్తి పెంపుదల

కేంద్ర మంత్రిత్వ శాఖ వార్షిక నివేదిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

1963 వ సంవత్సరంలో దేశంలో వివిధ బొగ్గు గనులలో మొత్తం 66 6 మిలియన్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి అయ్యింది. ఈ సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి పెరగడం మూలంగానూ, రవాణా సౌకర్యాలు పెంపొందడం మూలంగానూ బొగ్గు వాడకందారులకు కావలసినంత మేరకు అదనంగా బొగ్గు సరఫరా చెయ్యడం జరిగింది. ఈ సంవత్సరం రవాణా పరిస్థితి మెరుగు కావడంచేత బొగ్గు సరఫరా గరిష్ట స్థాయిలో జరిగింది. బొగ్గు సరఫరా విషయంలో వాడకందారులు ఎవరికీ అసంతృప్తి కలగలేదు.

ఈ విషయాలు కేంద్ర ఉక్కు గనులు భారీ ఇంజనీరింగు వ్యవహారాల మంత్రిత్వశాఖకు చెందిన గనులు, లోహాలశాఖలూకు 1963-64 వ సంవత్సరపు వార్షిక నివేదికలో వెల్లడి అయ్యాయి

బొగ్గు అభివృద్ధి వ్యవహారాల జాతీయ సంస్థ సమీక్షా సంవత్సరంలో పబ్లిక్ రంగంలోని బొగ్గు గనులలో 19 ప్రాజెక్టులు నిర్వహించింది వీటిద్వారా వ్యాపార సరళిలో బొగ్గు ఉత్పత్తి అయ్యింది ఇవికాక ఈ సంస్థ తృతీయ ప్రణాళికా కాలంలో బొగ్గు త్రవ్వకం నిమిత్తం క్రొత్తగా మరో 13 ప్రాజెక్టులు ప్రారంభించింది ఈ సంస్థ 1963-64వ సంవత్సరంలో 11 48 మిలియన్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి చెయ్యాలని లక్ష్యంగా పెట్టుకొన్నది. ఈ సంస్థ 1963 ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు 8 88 మిలియన్ల టన్నుల బొగ్గుఉత్పత్తి చేసింది. అనేక బొగ్గు త్రవ్వకం పథకాలు క్రింద పోలెండు, రష్యా, అమెరికా ఇంగ్లండు, ఫ్రాన్సు దేశాల సహాయ సహకారాలతో పని చురుగ్గా కొనసాగుతోంది.

కర్గాలీలోని బొగ్గుఉత్పత్తి అభివృద్ధి వ్యవహారాల జాతీయ సంస్థకు చెందిన బొగ్గు శుద్ధి కర్మాగారంలో 1963 లో 12 69 లక్షల టన్నుల జాతీయ కర్షణం ఉత్పత్తి అయ్యింది. 1962లో ఈ కర్మాగారంలో జాతీకర్షణం ఉత్పత్తి 10 68 లక్షల టన్నులు మాత్రమే. రష్యా, పోలెండు దేశాల సహకారంతో వెలకొల్పబడుతున్న మరో మూడు శుద్ధి కర్మాగారాలలో 1965వ సంవత్సరానికి ఉత్పత్తి ప్రారంభిస్తారు.

ఆంధ్ర ప్రదేశ్‌లోని సింగరేణి బొగ్గు కంపెనీ 1963-64లో 8 5 మిలియన్ల బొగ్గు ఉత్పత్తి చెయ్యాలంగా నిర్ణయించడం జరిగింది

పశ్చిమ బెంగాలుకు చెందిన రాణిగంజ్ బొగ్గు గనులలో 1963 ఏప్రిల్ డిసెంబరు మాసాలమధ్య 3 5 మిలియన్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి అయ్యింది. బొగ్గు ఉత్పత్తి పెంపొందించేందుకుగాను క్రొత్త బొగ్గు గనులలో త్రవ్వకం ప్రారంభించారు.

ప్రయివేటు రంగంలోని బొగ్గు గనులలో 1963-64 వ సంవత్సరంలో మొదటి తొమ్మిది నెలలలో మొత్తం సుమారు 86 మిలియన్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి అయ్యింది. ప్రయివేటు రంగంలోని బొగ్గు గనులకు అవసరమయ్యే విదేశీ మారక ద్రవ్యానుమతి కార్పోందుకుగాను ప్రపంచ బ్యాంకు 85 మిలియన్ల డాలర్ల మేరకు ఋణ సౌకర్యంకల్పించడానికి ఆమోదించింది.

నైవేలీ లిగ్నైట్ ప్రాజెక్టు

నైవేలీ లిగ్నైట్ ప్రాజెక్టు శాఖలూకు గనులలో 1963 నవంబరు మాసాంతానికి సుమారు పదిలక్షల టన్నుల లిగ్నైట్ త్రవ్వడం జరిగింది ప్రస్తుతం విద్యుత్కాదన చేస్తున్న నాలుగు 250 మెగావాట్ల కాప విద్యుచ్ఛక్తి కేంద్రాలకు ఈ గనులలో త్రవ్విన లిగ్నైటు సరఫరా చేస్తున్నారు. లిగ్నైట్ వాడకం జరిగే ఇతర విద్యుదుత్పాదన కేంద్రాలు పనిప్రారంభించేలోగా నైవేలీగనులలో క్రమంగా ఇంకా ఎక్కువ లిగ్నైటు తవ్వకం జరుగుతుంది ఏడాదికి 3 56 మిలియన్ల టన్నులు చొప్పున లిగ్నైటు త్రవ్వకం జరగాలన్న లక్ష్యం 1966వ సంవత్సరం ప్రారంభంలోనే సాధించబడగలదని ఆశిస్తున్నారు

ఖనిజాల ఉత్పత్తి

దేశంలోనూ విదేశాలలోనూ మన ఖనిజాలకు గిరాకీ పెరగడం ఫలితంగా ముడి ఇనుము ఉత్పత్తి క్రమంగా పెరిగింది. 1963 ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు గోవాతోసహా మొత్తం దేశంలో 14 5 మిలియన్ల టన్నుల ముడిఇనుము ఉత్పత్తి అయ్యింది. 1962 ఏప్రిల్ డిసెంబరు మాసాల మధ్య ముడి ఇనుము ఉత్పత్తి 13 6 మిలియన్ల టన్నులు మాత్రమే కిరుబురు ఇనుము తయారీ ఫ్యాక్టరీలో ప్రయోగాత్మక కృషి ప్రారంభమైంది. కిరుబురు నుంచి ముడి ఇనుము భారీ ఎత్తున విశాఖపట్నం రేవు నుంచి జపాన్‌కు ఎగుమతి చెయ్యడం 1965 వ సంవత్సరం మొదట్లో పే ప్రారంభం కాగలదని ఆశిస్తున్నారు. ఈలోగా ఈ ముడి ఇనుము దేశంలోని వివిధ ఉక్కు కర్మాగారాలకు సరఫరా చెయ్యడం జరుగుతోంది బైలాడిల్లాలోని ఒక కొత్త గనిలో ముడి ఇనుము తవ్వకం 1966 లో ప్రారంభం అవుతుంది ఇక్కడ నుంచి ముడి ఇనుము జపాను ఎగుమతిచేస్తారు. ఇలా ఎగుమతి చేసే నిమిత్తం ఆ దేశంలో ఇంతకు పూర్వమే ఒక ఒప్పందం కుదిరింది.

మారేడుపల్లి ప్రాంతంలో నేడు నీటిసరఫరా నిలుపుదల

సికిందరాబాద్, ఏప్రిల్ 2

కొత్తగా నిర్మించిన ఎత్తయిన రిజర్వాయర్‌కు పైప్ లైనులను కలిపే సందర్భంలో ఈ నెల 3వ తేదీ ఉదయం 8 గంటలనుండి రాత్రి 8 గంటలవరకు నెహ్రూనగర్ (మారేడుపల్లి) ప్రాంతానికి మంచినీటి సరఫరా నిలుపుదల అవుతున్నట్టు హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ (సికిందరాబాద్ డివిజన్) అడిషనల్ కమిషనర్ నెహ్రూనగర్ (మారేడుపల్లి) వాసులకు తెలియజేస్తూ ఒక ప్రకటన చేసారు. మూడవతేదీ ఉదయం 8 గంటల లోగా నీటిని సమృద్ధిగా నిల్వచేసుకోవలసిందని ఆయన మారేడుపల్లి వాసులకు సలహా ఇచ్చారు.

గోవా ప్రాంతానికి ప్రత్యేక ప్రతిపత్తి

మైసూరు ముఖ్యమంత్రి అభిప్రాయం

బెంగుళూరు, ఏప్రిల్ 2

గోవా ప్రజలు తమ భవితవ్యాన్ని తామే నిర్ణయించుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో అన్నారు గోవా ప్రజలను "అటో ఇటో లాగడం" రాజకీయంగా మహాపాపం చేయడమే నని ఆయన అన్నారు.

గోవాను మైసూరులో విలీనం చెయ్యాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారా అని ఒక సభ్యుడు ముఖ్యమంత్రిని ప్రశ్నించారు.

ఇటీవల గోవా శాసనసభ్యులు కొందరు తనను కలుసుకున్నప్పుడు గోవాకు ప్రత్యేక ప్రతిపత్తి కొనసాగాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని, వారి అభిప్రాయంపట్ల తాను సానుభూతి చూపడం జరిగిందని శ్రీ నిజలింగప్ప అన్నారు.

గాంధీ సమాధి పేరు మార్చాలనే సూచనకు నెహ్రూ నిరాకరణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 2

రాజ్‌ఘాట్ వద్దగల మహాత్మాగాంధీ సమాధికి, మహాత్మాగాంధీ స్మారకమని పేరు పెట్టాలనే సూచనను ప్రధాని నెహ్రూ నేడు త్రోసిపుచ్చారు.

శ్రీ కపూర్ సింగ్ లోక్‌సభలో యీ సూచనను చేశారు. మహాత్మా గాంధీ అస్థికలను వివిధ ప్రాంతాలకు పంపించినందువల్ల రాజ్ ఘాట్ నుకేవలం స్తూపమనే పిలవాలని, సమాధి అని పిలవకూడదని ఆయన అన్నారు.

కొన్ని అస్థికలను వివిధ ప్రాంతాలకు పంపించినంతమాత్రం చేతనే దానిని స్తూపమని పిలువనవసరం లేదని శ్రీ నెహ్రూ సమాధానం చెప్పారు. అంత్యక్రియలు రాజ్‌ఘాట్ వద్ద జరిగాయి కాబట్టి దానిని "సమాధి" అనే పిలవాలి.

సమాధివద్దగల "హేరామ్" అనే పదాలను ఎందుకు తొలగించారని శ్రీ సి. కె. భట్టాచార్య అడిగారు.

శ్రీ నెహ్రూ: వాటిని తొలగించలేదు. అవి యింకా అక్కడే వున్నాయి.

సమాధిపై అభివృద్ధి కార్యక్రమాలు వచ్చే సంవత్సరంలో పూర్తవుతాయని గృహనివాస శాఖామంత్రి శ్రీ ఎం. సి. ఛాగ్లా శ్రీ డి. సి. శర్మకు తెలియచేశారు. ఇంతవరకు యీ కార్యక్రమానికి 84 లక్షల రూపాయలు వ్యయమైనాయని ఆయన చెప్పారు.

1969లో మహాత్మాగాంధీశతజయంతి లోపువైనా, యీ పనులు పూర్తవుతాయా అని శ్రీ ఎస్. వి. రంగా అడిగారు. వచ్చే సంవత్సరంలోనే యీ పనులు పూర్తవుతాయని శ్రీ ఛాగ్లా మళ్ళీ చెప్పారు.

ఉస్మానియా యూనివర్సిటీలో అమెరికన్ సాహితీసంస్కృతుల పరిశోధనా కేంద్ర ప్రారంభోత్సవం ఈ నెల 1 వతేదీన జరిగింది. ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటైన సదస్సులో ప్రసంగించిన వక్తలను చిత్రంలో చూడవచ్చు.

ప్రజాస్వామ్య విశిష్టతా పునరుద్ఘాటనావశ్యకత

అమెరికన్ సాహితీ సంస్కృతుల పరిశోధనా కేంద్రంలో ప్రొఫెసర్ జెన్సెన్ అభిభాషణ

హైదరాబాద్, ఏప్రిల్ 2

వర్తమాన కాలంలో ప్రజాస్వామిక సంప్రదాయాల పునరుద్ఘాటనావశ్యకతను అమెరికన్ చరిత్రకారుడైన ప్రొఫెసర్ మెరిల్ జెన్సెన్ నేడిక్కడ వివరించారు.

ఉస్మానియా యూనివర్సిటీలో అమెరికన్ సాహితీ సంస్కృతుల పరిశోధనా కేంద్ర సదస్సులో ప్రసంగిస్తూ, "20వ శతాబ్దపు ఆర్థిక రాజకీయ పరిస్థితుల దృష్ట్యా 18వ శతాబ్దానికి చెందిన రాజకీయాదర్శాలు అప్రస్తుతంగా కొన్నిసందర్భాలలో గోచరిస్తాయి" అని ప్రొఫెసర్ జెన్సెన్ అన్నారు.

"అయినప్పటికీ కూడా వాటిస్థానే మనం ప్రతిష్ఠించుకోవడానికి 20వ శతాబ్దం అంతకుమించిన ఉత్తమాదర్శాలను మనకు అందజేయలేదు. అలా చేయగలదనే విశ్వాసం నైతం నాకులేదు. అందుచేతనే ప్రజాస్వామిక ఆదర్శ సంప్రదాయాలు 17,18 శతాబ్దాల నుండి పరిణంగా మనకు సంక్రమించాయి. వాటికి తిరిగి అన్వయం చెప్పుకోవడం అవసర"మని ప్రొఫెసర్ జెన్సెన్ వివరించారు.

"అమెరికన్ ప్రజాస్వామ్య సంప్రదాయాల పుట్టుపూర్వోత్తరాలు" అనే అంశంపై ప్రొఫెసర్ జెన్సెన్ ప్రసంగించారు. దేశంలో ప్రధానమైన విశ్వవిద్యాలయాలన్నిటికి చెందిన సుమారు 100 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరైనారు. ఈ సదస్సు నిన్నటి రోజున ప్రారంభమైనది.

పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం పూర్తిగా మృగ్యం

కెనడా ప్రొఫెసర్ క్లైటన్ కిచన్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

అల్పసంఖ్యాకుల విషయంలో భారత, పాకిస్తాన్ దేశాలు విభిన్నదృక్పథాలను కలిగివుండటానికి, ఆ దేశాలకు రాజకీయ లక్ష్యాలలో ప్రాథమికమైన భిన్నత్వం వుండటమే కారణమని ప్రొఫెసర్ క్లైటన్ కిచన్, 'డిస్పాట్చర్' అన్న కెనడా పత్రికలో యిటీవల వ్రాశారు

ప్రొఫెసర్ కిచన్ యింకా యిలా వ్రాశారు:- భగవంతుడే రాజ్యాధినేత అన్న రాజకీయ సిద్ధాంతాన్ని అనుసరించే ముస్లిమ్ రాజ్యంలో హిందువులు ఉనికే ఒక సమస్యగా తయారౌతుంది. కాని మతాతీత రాజ్యమైన భారత దేశంలో ముసల్మానులు "రెండో తరగతి పౌరులు" అవాంఛనీయులు కాజాలరు ఢిల్లీలో కేంద్రమంత్రి వర్గంలో విద్యాశాఖ మంత్రి ముసల్మాను శ్రీ ఎం.సి. ఛాగ్లా భద్రతాసంఘంలో భారతదేశం తరపున వాదించడం, మరో ప్రముఖ ముసల్మాను భారతదేశపు ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్, రాష్ట్రపతి రాధాకృష్ణన్ లేని సమయంలో భారత పార్లమెంటు ముందు రాష్ట్రపతి ఉపన్యాసం యివ్వటం యీ విషయాలు పై అంశాన్ని నిరూపించగలవు. పాకిస్తాన్‌లో ఉన్నాధికారులలో హిందువులెవ్వరూ లేకపోవటంగూడా ముఖ్యంగా గమనించ వలసిన విషయం. పాకిస్తాన్ ఇస్లామిక్ రాజ్యం అనీ, ప్రజాస్వామ్యం లేని రాజ్యంఅనీ నిశ్చయంగా చెప్పవచ్చు. ఈ రాజ్యంలో ఉన్నత పదవులను ఆశించలేని రాజ్యంఅనీ నిశ్చయంగా చెప్పవచ్చు. ఈ రాజ్యంలో ఉన్నత పదవులను ఆశించటానికి ముసల్మానులు మాత్రమే అర్హులు.

పశ్చిమ బొంబాయిలో ఆభరణాల ప్రదర్శనం

బొంబాయి, ఏప్రిల్ 2

భారత ప్రభుత్వంలో పరిశ్రమల మంత్రిత్వశాఖకు చెందిన అఖిలభారత చేతి కళల బోర్డు శాఖలూకు సంచార ప్రదర్శన యూనిట్ ఏర్పాటుచేసిన ఆభరణాల ప్రదర్శనానికి మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఏప్రిల్ 9న జహాంగీర్ ఆర్ట్ గ్యాలరీలో ప్రారంభోత్సవం జరుపుతారు.

బొంబాయిలోని శిల్ప కేంద్రం సహకారంతో ఈ ప్రదర్శనం యేర్పాటు చేయబడింది. దేశంలో వివిధ భాగాలలో వెండి, యితర లోహాలతో తయారుచేయబడిన ఆభరణాలు సంప్రదాయ సిద్ధంగా తయారైన ఆభరణాలు బంగారపు ఆభరణాలు మొదలైనవి, దీనిలో ప్రదర్శించబడతాయి. ఆభరణాల విషయంలో జానపద సంప్రదాయాలను ప్రచారంలోకి తీసుకురావడం, వాటిని పునరుద్ధరించటం మొదలైనవి ఈ ప్రదర్శన ఆదర్శాలు

మొదట్లో ఢిల్లీలో క్రిందటి నవంబర్ నెలలో ఈ ప్రదర్శనం యేర్పాటు చేయబడింది. ఆతర్వాత దీన్ని జైపూర్, ఇండోర్ అహమ్మదాబాద్ నగరాలలో యేర్పాటు చేశారు.

ఏప్రిల్ 15 వరకు ప్రజలు ఈప్రదర్శనాన్ని మధ్యాహ్నం 3 నుంచి 8 గంటల వరకు తిలకించవచ్చును.

మధ్యప్రదేశ్ స్పీకర్ తరపున సుప్రీంకోర్టుకు న్యాయవాది

భోపాల్, ఏప్రిల్ 2 (పి.టి.ఐ)

తమ తమ అధికారాల గురించి ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ, అలహాబాద్ హైకోర్టు మధ్య ఏర్పడిన వివాదంపై ఈ నెల 6 వ తేదీ జరుగనున్న విచారణ సందర్భంగా ఒక న్యాయవాదిని సుప్రీంకోర్టుకు పంపడానికి మధ్య ప్రదేశ్ అసెంబ్లీ నేడు ఏకగ్రీవంగా నిర్ణయించింది.

సుప్రీంకోర్టు నోటీసును పురస్కరించుకొని అసెంబ్లీకి వచ్చిన టెలిగ్రామ్‌పై ఈ నిర్ణయం గైకొన్నారు.

స్పీకర్ తరపున ఒక న్యాయవాదిని సుప్రీంకోర్టుకు పంపాలని సూచిస్తున్న తీర్మానాన్ని ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా ప్రతిపాదించగా సభ ఆమోదించింది.

వచ్చే శనివారంనాడు కూడా లోక్‌సభ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (పి. టి. ఐ.)

వివిధ మంత్రిత్వ శాఖల బడ్జెట్ పద్దులపై పరిశీలనకు ఎక్కువ కాలం వినియోగించే నిమిత్తం ఈ నెల 11 న లోక్‌సభ సమావేశమవుతుంది.

ఈ పద్దులపైజరిగే చర్చలలో పాల్గొనేందుకు కావలినంత అవకాశం వుండటం లేదనిపించిందని సభ్యులుచెప్పిన అసంతరం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా చేసిన ఈ సూచనను సభ ఆమోదించింది.

ఉన్న సమయంలో దాదాపు 60 శాతం కాంగ్రెస్ పార్టీకి, 40 శాతం ప్రతిపక్షాలకు కేటాయిస్తున్నట్లు స్పీకర్ చెప్పారు. ప్రతి మంత్రిత్వశాఖ పద్దుమీద జరిగేచర్చలోనూ ఇద్దరు ముగ్గురు మంత్రులు పాల్గొంటూవుండడంచేత, సాధారణ కాంగ్రెస్ సభ్యులకు సభలో ప్రసంగించే అవకాశం కొద్దిపాటిగానే కలుగుతున్నట్లు కూడా స్పీకర్ అన్నారు.

సభ వెలుపల ఒక పార్టీవున్న ప్రతి వర్గానికి అన్ని పద్దులమీదనూ ప్రసంగించేందుకు అవకాశం వుండాలని పోషలిస్టు సభ్యుడు శ్రీ రామసేవక్ యాదవ్ అన్నారు.

ఏప్రిల్ 21 లోగా ఫైనాన్స్ బిల్లును సభ ఆమోదించవలసి వుంది.

పశ్చిమ నిర్మూలనలో స్వచ్ఛందసంస్థల కృషి ప్రాధాన్యం

గుంటూరుజిల్లా కలెక్టర్ శ్రీనివాసాచారి అభిభాషణ

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు, ఏప్రిల్ 2

సాంఘికసంస్థలు, స్వచ్ఛందంగావచ్చి పనిచేస్తే తప్ప, వ్యభిచార నిరోధం సాధ్యంకాదని, అందుకని అలాంటి సందర్భాలు నిజాయితీగా ఈ కార్యక్రమ నిర్వహణకు పూనుకొని నిస్వార్థంగా, పనిచేయాలని జిల్లాకలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి అన్నారు హైదరాబాదులోని నారీసుదార్ సొసైటి ఆధ్వర్యాన, ఏర్పాటయిన సభలోమాట్లాడుతూ, కలెక్టరు, పై విధంగా ఉద్ఘాటించారు,

జిల్లా మెడికల్ ఆఫీసరు శ్రీ ఆర్. ఆర్. రెడ్డి స్వాగతవచనాలు పలికారు. హైదరాబాదులో ఈ సంస్థఎలా పని చేస్తున్నదీ కుమారిరాధాకృష్ణ వివరించారు.

బాల్య వివాహాలు, గృహకల్లోలాలు, వైధవ్యం, దారిద్ర్యం, ఇత్యాదికారణాలవల్లనే వ్యభిచారం ప్రబలుతున్నదని దీని నిరోధానికి రక్షణగృహాలు, వృత్తికేంద్రాలుచాలావరకుసహకరించగలవనీ, ఈ పనిని ప్రస్తుతం ఈ సంస్థలు కొంతవరకు విజయవంతంగానే చేస్తున్నాయనీ ఆమెఅన్నారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎం. రాధాకృష్ణనాయర్ మాట్లాడుతూ, గుంటూరు జిల్లాలోనే ఈ వ్యభిచార నేరం అత్యధికంగా ఉన్నదనటం నిజం గాదనీ మిగతా జిల్లాలతో పోల్చిచూస్తే ఈ జిల్లాలో ఎక్కువేంగాదనీ అన్నారు.

వ్యభిచార నిరోధ చట్టాన్ని అమలు జరుపుటలో పోలీసుశాఖ ఎదుర్కొంటున్న కష్టాలను, ఇబ్బందులను శ్రీ రాధాకృష్ణనాయర్ తెలియచేశారు.

డాక్టర్ సత్యభామా రెడ్డి, డాక్టరు సి. రామదాసు, డాక్టర్ రామచంద్రన్ ఇంకా ఇతరులు ఈ గోష్ఠిలో పాల్గొన్నారు.

శ్రీ పి. ఎం. రావు వందన సమర్పణతో రెండు రోజులు జరిగినగోష్ఠి ముగిసింది.

క్రిముల ఆత్మరక్షణ పాటవం

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని పట్టణ ప్రాంతాలలో ఒకరకం కీటకాలపై డి.డి.టి. చివరకు బి.హెచ్. అనే కిమినంహారిణి కూడా పని చేయడం లేదని తెలుస్తున్నది.

ఈ కారణంగా, హైదరాబాద్, గుంటూరు, విశాఖపట్నం, విజయవాడ మొదలైన పట్టణ ప్రాంతాలలో మలేరియా నిర్మూలన కార్యక్రమం స్థానికాధికారులకు చిక్కు సమస్యగా తయారైనదని ఇక్కడ తెలుపుతున్నారు.

పైన పేర్కొన్న ప్రాంతాలలో ఇటీవలనే మలేరియా వ్యాధి వ్యాపించింది.

ఒకే సంస్థ ఆధ్వర్యంలో క్రీడా సంఘాలు

జాతీయవిధానం రూపొందడానికి అవసరమని శ్రీ ఛాగ్లా ఉద్బోధ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (పి టి ఐ)

క్రీడలపట్ల జాతీయవిధానం రూపొందించుకోవడానికి వీలుగా, దేశంలోని క్రీడా సంఘాల నన్నిటినీ ఒకే సంస్థ ఆధ్వర్యంలోకి కొనితీరావడం అత్యావశ్యకమని కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం సి ఛాగ్లా నేడుఇక్కడ వక్కాణించారు.

ఆలిండియా స్పోర్ట్స్ కౌన్సిల్ ఈ సందర్భంలో సమన్వయ సంస్థగా వ్యవహరించవచ్చునని ఆయన సూచించారు

వివిధ క్రీడా సంఘాలకు స్వతంత్రాధికారులు ఉండరాదని తాను చెప్పడం లేదనీ, క్రీడాభిలాషను అభివృద్ధి పరచవలసిన దృష్ట్యా, దేశ ప్రయోజనాల దృష్ట్యా వివిధ సంఘాల మధ్య సమన్వయం అవసరమనిశ్రీ ఛాగ్లాఅన్నారు

అఖిలభారత క్రీడా వ్యవహారాల ద్వితీయ మహాసభకు ఇక్కడ విజ్ఞాన భవన్‌లో ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ ఛాగ్లా పై విధంగా చెప్పారు.

వివిధ క్రీడా సంఘాలు తమ ప్రధాన కార్యాలయాలను ఢిల్లీలో ఏర్పాటు చేయాలని ఉద్యోగిస్తే, కార్యాలయాలకు అవసరమైన భవనాల నిర్మాణంలో ప్రభుత్వ సహాయం లభించగలదనిఆయన హామీ ఇచ్చారు.

దక్షిణాఫ్రికాలో ఖైదీల సమస్య పరిశీలన

9 రాజ్యాల కమిటీ ఏర్పాటు

ఐక్యరాజ్య సమితి, ఏప్రిల్ 2

దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న జాతి పరమైన విధానాలు, రాజకీయ ఖైదీల పట్ల అత్యాచారాలకు వ్యతిరేకంగా భద్రతామండలి నిత్యరక్షణే చర్య గైకొనాలని ఆఫ్రో ఆసియా దేశాలు అభ్యర్థించాయి వీలైనంత త్వరలో సమావేశం జరపడానికి భద్రతామండలికి అభ్యర్థన పంపాలని నిర్ణయిస్తూ ఆఅభ్యర్థనను రూపొందించేందుకు 9మంది సభ్యులతో ఒక కమిటీని నియమించారు.

అభ్యర్థన పంపిన సంఘంలోగినీ, ఇండియా ఇరాన్ ఎథియోపియా, లైబీరియా, మడగాస్కర్, మొరాక్కో, బ్రాలిథోన్, ట్యునీషియా ప్రతినిధులుఉన్నారు.

ఆ అభ్యర్థన విషయంపై నిపుణుల నివేదిక భద్రతామండలికి అందేవరకు రెండు వారాలైన పట్టవచ్చునని ఆఫ్రికా-ఆసియా బృందం అధ్యక్షులైన ట్యునీషియా ప్రతినిధి మహమూద్ మెత్తిరి అన్నారు

భద్రతామండలి సమావేశాన్ని ఈ నెలాఖరులోగా జరుపవచ్చునని, అయితే దక్షిణాఫ్రికాలో పరిస్థితి, ముఖ్యంగా రాజకీయ నిర్బంధితుల ఉరితీతవంటి చర్యలవల్ల తీవ్రరూపం దాల్చినట్లయితే భద్రతామండలి సమావేశాన్ని అంతకు ముందేఏర్పాటుచేయవలసిందిగాకోరడం జరుగగలదని ఆఫ్రికా, ఆసియా దేశాల వర్గాలవారన్నారు.

బహుదాపథకం అమలు తథ్యం

లోక్‌సభలో మంత్రి

కె. యల్. రావు హామీ

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

చిత్తూరు జిల్లాలో బహుదా పథకం తప్పక అమలు జరగగలదని లోక్‌సభలో ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ పద్దులపై చర్చకు సమాధానం ఇస్తూ మంత్రి డాక్టర్ కె. యల్. రావు హామీ ఇచ్చారు.

చర్చ సందర్భంలో శ్రీ సి. యల్. నరసింహారెడ్డి (స్వతంత్రపార్టీ) ఈ విషయాన్ని ప్రస్తావించారు

ఈ పథకాన్ని గురించి తనకు చక్కగా తెలుసుననీ, వ్యయం దృష్ట్యా మాత్రమే ఈ పథకం ఇంతవరకు అమలు పరచడం జరగలేదని డాక్టర్ రావు చెప్పారు.

అనావృష్టి ప్రాంతం ప్రయోజనాలకు ఉపయోగపడే ఈ పథకాన్ని అమలు పరచడం తథ్యమని పేర్కొంటూ ఈ పథకాన్ని పరిశీలించ వలసినదిగా రాష్ట్ర ప్రభుత్వానికి సూచించగలనని డాక్టర్ రావు చెప్పారు.

రక్షణనిధి కేంద్ర కాతాకు 58 కోట్ల రూపాయల జమ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (పి.టి.ఐ.)

జాతీయ రక్షణనిధికిగాను కేంద్ర కాతాకు గత మార్చి నెలాఖరు వరకు 58 కోట్ల 29 లక్షల రూపాయల మొత్తం జమ అయినది. ఇందులో విదేశాల నుంచి వచ్చిన మొత్తాలు కూడా ఉన్నాయి. బ్రిటన్ నుంచి 20 లక్షల రూపాయలు, ఇతర దేశాలనుంచి 63 లక్షల రూపాయలు రక్షణ నిధికి విరాళాలుగా వచ్చాయి.

పొగాకు కంపెనీలలో గుమాస్తాల సమ్మె కొనసాగింపు

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు, ఏప్రిల్ 2

పొగాకు కార్మికులు సమ్మెను విరమించడానికై ఇండియన్ టొబాకో అసోసియేషన్, పట్టణ పొగాకు కార్మిక సంఘం మధ్య జరుగుతున్న చర్చలు ఇప్పటికీ గుమాస్తాలు సమ్మె చేస్తున్న కారణాన పొగాకు కంపెనీలలో పనిపాడైతేసు.

వర్ధమాన దేశాలకు ఎగుమతి సౌకర్యాలు

జనీవా సభలో గోయెంకా విజ్ఞప్తి

జనీవా, ఏప్రిల్ 2 (పి టి.ఐ)

అభివృద్ధిచెందుతున్న దేశాలకు చెందిన ఉత్పత్తిదారులకు, పాడిక ఉత్పత్తిదారులకు, అభివృద్ధి చెందిన దేశాలలోని మార్కెట్లను విస్తరించే అవకాశాలను రూపొందించటానికి క్రియాశీలాత్మకమైన చర్యలు తీసుకోవాలని ఇవాళ ఐక్యరాజ్య సమితి వాణిజ్యమహాసభలో భారత వాణిజ్య మండలుల సమాఖ్య అధ్యక్షుడు, ఐక్యరాజ్యసమితి వాణిజ్యమహాసభ ప్రతినిధి శ్రీ కె. పి. గోయంకా చెప్పారు.

ఈ విషయాన్ని గురించి సమావేశాలు జరుపుతున్న రెండవ కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ "స్వీయాభివృద్ధికి అత్యంత ప్రధానమైన తొలిషరతు ఎగుమతులని" అభివర్ణించారు.

"భారతదేశంలో తృతీయ పంచవర్ష ప్రణాళికా మధ్యకాలం కొనసాగుతున్నప్పటికి, పరిమితమైన స్థాయిలో పరిశ్రమించినను పారిశ్రామికాభివృద్ధికి విశాలం కలిగినట్లు కనుపిస్తుంది. ప్రజలకొనుగోలు శక్తిలోని కొరత, చాలినంత పెట్టుబడి లేకపోవటం, విదేశమారక ద్రవ్యం సేకరణ విషయంలో గల యిబ్బందులు, యితర విషయాలతో పాటు ప్రధానమైన అవరోధాలుగా ఉన్నాయి. భారతదేశం భారీస్థాయిలో నిర్మాణం చేయగల అనేక ఉత్పత్తుల సందర్భంలో, కొన్ని ముఖ్యమైన మార్కెట్లలో ప్రవేశించటానికి అవకాశం ఏర్పడితే, ఆర్థికాభివృద్ధికియింధనవల్ల విశేష ప్రయోజనం కలిగింది.

భారత ప్రతినిధి శ్రీ టి స్వామినాథం ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

"వాణిజ్య అవరోధములైన పెచ్చు టారిఫ్‌లు, సామూహిక నిర్బంధములు మాత్రమేగాక, ప్రత్యేకంగా అనుకూలమైన టారిఫ్‌లు, వాణిజ్య సౌకర్యాలు సమకూర్చుటం ద్వారా" విశేషంగా ప్రవేశావకాశములు కలిగించవచ్చునని శ్రీ గోయెంకా చెప్పారు.

ప్రధానంగా ఎగుమతికి ఉద్దేశించిన ఉత్పత్తులను కొనసాగించే పరిశ్రమలకు పెట్టుబడి రంగంలో పారిశ్రామికాభివృద్ధి కొందినట్టి తక్కువ అభివృద్ధి చెందినట్టు దేశాల సహకారాన్ని గురించి శ్రీ గోయెంకా ప్రస్తావిస్తూ యిలా చెప్పారు:

"భారత దేశంలో విదేశసహాయకారులు పెట్టుబడిని యిచ్చేసందర్భంలో ఇక్కడ తయారుచేసే ఉత్పత్తులను ఎగుమతి చేయకూడదనే షరతును విధించిన కార్యాక్రమము లున్నాయని తెలుపటానికి నేను విచారిస్తున్నాను. కాని ఈ దృక్పథంలో కొంతమార్పు కనిపిస్తున్నప్పటికీ ఇంకా వ్యతిరేకత కొనసాగుతూనే ఉంది."

పారిశ్రామికాభివృద్ధి కొందినదేశాల జాతీయ విధానాలను పునర్వ్యవస్థీకరించవలసిన అగత్యం లేకపోగా ఉందని శ్రీ గోయెంకా చెప్పారు. ఇందువల్ల అభివృద్ధిచెందుతున్న దేశాలలోని ఉత్పత్తిదారుల, పాడిక ఉత్పత్తిదారుల ఉత్పత్తులను అధికస్థాయిలో దిగుమతి చేసుకోగలిగి ఉండాలి. అంతేగాక తక్కువ అభివృద్ధిచెందిన దేశాలు ఈ రంగంలోసహాయం ఆర్థిక పెట్టుబడిని అభివృద్ధిపొందిన దేశాలనుండి పొందటానికి ఇతోధికమైన కృషిచేయాలని శ్రీ గోయెంకా అన్నారు.

చేమగ్గా

వాణిజ్య భూమి

నగరస్టాక్ మార్కెట్ లో ఒక్కబయో కెమికల్స్ వాటాలలోనే వ్యాపారం

హైదరాబాదు, ఏప్రిల్ 3

నేడు హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజీలో మందకొడిగా సాగిన వ్యాపారంలో ఒక్కబయో కెమికల్స్ వాటాలే చేతులు మారాయి. వీటిలో స్వల్పంగా వ్యాపారం జరిగినా క్రిందటి ముగింపు 4-06 వద్దనే ముగిసింది.

ముగింపుధరలు(ఏప్రిల్ 2)

ఆర్డినరీ:- ఆజంజాహి 51-00; డి.బి ఆర్. 78-00; ఎం. ఎస్. కె. 1-50; నిర్ సిల్క్ 7-69;ఉస్మాన్ పాహి 45-00; సూర్యలక్ష్మి 2-50; నిర్పూర్ పేపర్ 12-87; కెమికల్ ఫార్మస్యూటికల్స్ 26-00; కెమికల్ ఫెర్టిలైజర్స్ 9-00; బయో కెమికల్ 4-06. నిజాంసుగర్ 54-50; సింగరేణి 9-75; వజీర్ సుల్తాన్ 34-25;తుంగభద్రాఇండస్ట్రీస్ 9-00; హైదరాబాద్ రోలర్ ఫ్లోర్ 4-50; ఆస్బెస్టాస్ సిమెంట్స్ 24-00; హైదరాబాద్ పాటరీస్ 12-00; వన్యం సిమెంట్స్100-00; ఇండియన్ డెటా సేటర్స్ 50-00; ఆటోఫిన్ లిమిటెడ్ 50-00; ఆల్విన్ మెటల్స్ 12-00; హైదరాబాద్ కన్‌స్ట్రక్షన్ 31-00; మోపెడ్స్ఇండియా 2-50.

ప్రిఫరెన్స్ వాటాలు:-

నిజాంసుగర్ 5 శాతం 19-00; 4 శాతం 15-00; నిర్పూర్ పేపర్ 6 శాతం 64-25; నిర్ సిల్క్ 6 శాతం 125-00; వజీర్ సుల్తాన్ 7 శాతం 95-00; ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 210-00.

డెబెంచర్లు:-

ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 1/2 శాతం (1974) 99-31; 4 1/4శాతం (1970) 98-12; 4 1/4 శాతం (1972) 97-75; 4 శాతం(1967) 97-75; 4 శాతం (1968) 97-00. 4 శాతం (1969) 97-00; 4 శాతం (1971) 96-50.

హైదరాబాద్ స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00; 4 శాతం (1968) 97-00.

విద్యుచ్ఛక్తి బాండ్లు:-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/4 శాతం (1970) 92-00

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజి

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారం నిన్నటి మందకొడి ధోరణే నేడు కూడా కొనసాగి ఒక్క రెండు కంపెనీ వాటాలకే వ్యాపారం పరిమితమైంది. సుగర్స్‌లోనూ, మిళ్ళమా జాబితాలో వ్యాపారం లేదు

కాంటింగ్స్‌లో కన్యాలిడేటెడ్ కాఫీ అరధర 25 నయాపైసలు పెరిగింది. టెక్‌స్టైల్స్‌లో మధురమిల్స్ షేరులలో క్రిందటి ముగింపుధర కొనసాగింది.

ముగింపుధరలు (ఏప్రిల్ 2)

దక్కన్ సుగర్స్ 11-90, బ్రూమాంటెక్స్2-41;కొచ్చిన్ మలబార్స్6-42, కన్యాలిడేటెడ్ కాఫీ 21-00 పాక్టరీ లాన్ వ్యాలీ 4-40; పెరియకరమలై 3-44; ఆడిన్ 134-50; మదురా 35-40; నాట్ ఇండియా విస్కోస్ 128-50; తిరువాన్కూర్ రేయాన్స్ 23-50; అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 19-80; అలోక్ టెక్స్టైల్స్ 6-97; దాల్మియాసిమెంట్స్18-00; ఇండియా సిమెంట్స్ 5-65; మెట్టూరు కెమికల్స్ 13-65.

నగదు జాబితా:— సెక్యూరిటీలు భారత ప్రభుత్వరుణాలు 4 1/2 శాతం 100-10; 4 1/2 శాతం (1966) 100-00; మద్రాసు ప్రభుత్వ రుణాలు 4 1/4 శాతం. (1970) 98-72; 4 1/4 శాతం (1972) 97-70; 4 1/2 శాతం (1974) 99-27.

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంకు 157-00, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 148-50; పంజాబ్ నేషనల్ బ్యాంకు 19-27

మగర్స్:- ఆంధ్ర 14-75; కావేరి 100-00; ఇ. ఐ. డి. 85-65, కె. సి. పి. 24-00; మైసూరు 44-65.

రబ్బర్స్:- సైలాన్ 5-95; మలంకరా 16-50 ; రాజగిరి 21-51; వైకుంఠం 35-10.

టీ:- దేవపోలా 24-08; హైలెబూరియా 12-90; హైల్యాండ్ 15-60; సాన్‌సుఖ్ 23-00; పార్క్‌సైడ్ 26-33, పీర్ మేడ్ 20-62, యునైటెడ్ నీలగిరి 23-22.

కాఫీ:- కాఫీల్యాండ్స్ 16-62;

టెక్‌స్టైల్స్:- బకింగ్ హామ్స్ 295-00; కోయంబత్తూరు కాటన్ 275-00; కోయంబత్తూరు కాటన్ 137-00, కోయంబత్తూరు వరోనీర్ 258-50; రాజలక్ష్మి 96-50; వసంత 255-00, వెంకటేశ 150-00.

సిమెంట్స్:- ఒరిస్సా 13-70.

కెమికల్స్:- ఫ్యాక్స్ 5-40; తిరువాన్కూరు కెమికల్స్ 19-62.

ట్రాన్స్పోర్ట్:- స్టాండర్డ్ మోటార్స్ 10-00, ట్రావెల్ ఇన్వెస్ట్‌మెంట్స్ 214-00.

మిళ్ళమ జాబితా:మిన్నీ 282-00; కార్బొరెండమ్ 177-20; మద్రాసు రబ్బరు 14-87; ప్యాకీస్ కన్ఫెక్షనరీ 8-25; ఆల్బీస్ ఇండియా 119-00, టెక్స్‌టూల్స్ 142-50; యునైటెడ్ ప్రెజెర్స్ 33-00; వెస్టరన్ ఇండియా ప్లయివుడ్స్ 202-00.

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

నేడు బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీలో కొన్ని ముఖ్యమైన కంపెనీల వాటాలధరలు మరింత తగ్గిపోయాయి.

టాటా ఆర్డినరీ, నేషనల్ రేయాన్స్ హింద్ మోటార్స్, టాటా ఇంజనీరింగు కంపెనీల వాటాలధర నిశ్చలంగా ప్రారంభమై మొదట్లోనే కొంచెం పెరుగుదల చూపాయి. పెక్కు కంపెనీల వాటాల ధరలు తగ్గుముఖం చూపాయి.

ముగింపు ధరలు (ఏప్రిల్ 2)

స్టీల్స్:- టాటాఆర్డినరీ ముగింపు 46-25; ఇండియన్ ఐరన్ 24-60;

1 టెక్స్‌టైల్స్:- వెంచరి 611-00 స్టాండర్డ్ 654-00; న్యూదేశీ 246-00; కోహినూర్ 336-50, బొంబాయి డైయింగ్ 60-00; టాటామిల్స్ 56-70.

మిళ్ళమ జాబితా:— నేషనల్ రేయాన్స్ 375-50. టాటా ఇంజనీరింగు 299-25; వోల్టాస్ 260-00; ప్రీమియర్ కన్‌స్ట్రక్ట్ 160-00; ప్రీమియర్ ఆటోమొబైల్ 101-00; జేలాపూర్ సుగర్ 220-00; ఇండియన్ డైస్టఫ్ 296-25; టాటా కెమికల్స్ 18-28; సిండియా స్టీం 15-28; ఆసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ 148-25; బొంబాయి బర్మా (పాతది) 60-00; హింద్ మోటార్స్ 18-28.

నూనెగింజల మార్కెట్

బొంబాయి (ఏప్రిల్ 2)

నేడు బొంబాయి నూనెగింజల మార్కెట్‌లో వ్యాపారం మందకొడి ధోరణిలో సాగింది. క్రెడిట్‌లో చెల్లించిన తిరుగుబాటు ప్రభావం బొంబాయి నూనెగింజల మార్కెట్‌లో కనబడి అముదాలధర కొంచెం మెరుగుగా ఉంది. వేరుసెనగ ధర నిన్నటి ముగింపు ధర వద్దనే ముగిసింది. అవిసెలలో పెరుగుదల సామాన్యంగా ఉంది. మొత్తంమీద అముదాలలో 5 వేల బ్యాండిల్ వ్యాపారం జరుగగా వేరుశనగలో వ్యాపారం స్వల్పంగా ఉంది.

అముదాలు (జూన్) ప్రారంభం 171-12; ముగింపు 171-67;

వేరుసెనగ (జూలై) ప్రారంభం 236-37, ముగింపు 236-50; (ఏప్రిల్) ముగింపు. 240-00, వేరుసెనగ తెలకపిండి (ఏప్రిల్) ముగింపు 416-00;(జూలై)ముగింపు. 428-00. వేరుసెనగనూనె (ఏప్రిల్ ముగింపు 82-60.

అవిసెలు (జూన్ ముగింపు41-22; ప్రత్తిగింజలు (ఏప్రిల్) ముగింపు 97-50. (జూలై) ముగింపు 104-00.

ప్రత్తిమార్కెట్

బొంబాయి (ఏప్రిల్ 2)

మద్దతు లేకపోవడంతో బొంబాయి ప్రత్తి వాయిదా మార్కెట్‌లో నేడు ప్రారంభంలోఉన్నలాభాలునిలబడలేదు చురుకైన వ్యాపారం జరిగి మొదట్లో ధరలు పెరిగాయి. కాని ప్రభుత్వం చర్య తీసుకొనగలదనే భయంతో ఈ పెరుగుదల నిలిచిపోయింది. మొత్తం మీద 25 వేల బేళ్ళ వ్యాపారం జరిగింది.

ఐ. సి. సి. మొగలాయీ జరిల్లా(మే) ప్రారంభం. 755-75 ముగింపు 754-00.

రెడిధరల మార్కెట్‌లో వ్యాపారం తాపీగా ఉంది.

నగర మార్కెట్

కొత్తూరి సీతయ్య గుప్త

ఫోన్ : 41255

100 కిలో గ్రాముల తూకం

గురువారం 2-4-64

సన్నబియ్యం	—	—
19 నెం బియ్యం	—	—
దొడ్డు బియ్యం	—	—
గొట్టిబియ్యం	—	—
అక్కుళ్ళు	—	—
అక్కుళ్ళు పొ	—	—
ఫ్లోర్ పోగాలు	—	—
తెల్ల తొన్నలు	48-00	50-00
చల్ల తొన్నలు	40-00	44-00
పచ్చ తొన్నలు	39-00	41-00
పసుపు	114-00	134-00
పెద్ద కందులు	72-00	75-00
ఎర్ర కందులు	68-00	70-00
పెసలు	64-00	72-00
మినుములు	64-00	68-00
సెనగలు	58-00	59-00
ఉలవలు	33-00	34-00
బెల్లం	54-00	63-00
మిర్చి	120-00	212-00
కొత్త చింతపండు	68-00	95-00
ఉల్లిగడ్డ	10-00	15-00
గోధుమలు	70-00	80-00
మక్కగోధుమలు		
ఎఱ గోధుమలు	—	—
కుసుమలు	53-00	55-50
నువ్వులు	110-00	125-00
యిలాతివలుకు	85-00	88-00
పెద్దయిలాతి	115-00	117-00
అముదాలు	60-00	63-00
పత్తిగింజలు	34-00	38-00
నూనె	19-25	
పెద్ద కందిపప్పు	98-00	102-00
చిన్న కందిపప్పు	88-00	92-00
మినప పప్పు	90-00	93-00
పెసర పప్పు	92-00	98-00
సెనగ పప్పు	70-00	72-00
పిరిసెనగ పప్పు	80-00	81-00
లంక పప్పు	65-00	66-00
దనియాలు	115-00	120-00
ఇలాతికాయ	—	—

బొంబాయి మార్కెట్

గురువారం ఏప్రిల్ 2

బులియన్ వెండి	259-60
రాగిపుక్కు	670-00
తుత్తునాగం	260-00
సీసం	245-00
తగరం	312-00
పుదీన	90-00
పాదరసం	2150
కర్పూరం	30-00
లవంగాలు	290-00

నూనెగింజలు రెడి

వేరుసెనగ పెద్దది	49-50
నిజాం	50-50
కోరమాండల్ రెడి	52-00
అవిసె పెద్దది	40-25
చిన్నవి	39-00
అముదాలు (మద్రాసు).	34-25
" పెద్దవి	32-75
వేరుసెనగనూనె రెడి	32-60
అవిసె నూనె	16-16
అముదం మొదటిరకం	16-00
రెండవ రకం	13-90
కొబ్బరినూనె	27-00
మిరియాలు	190-00

రోల్డ్‌గోల్డ్ ఆభరణాలు చేసేవారికి బంగారం పర్మిట్ పద్ధతి రద్దు

న్యూఢిల్లీ ఏప్రిల్ 2 (పి.టి.ఐ.)

రోల్డ్‌గోల్డ్ ఆభరణాలు, పైన బంగారం పేరుఉండే ఆభరణాలు తయారు చేసేవారికి మామూలు బంగారం ఆభరణాలుచేసేవారికి ఇచ్చే పర్మిట్ పద్ధతిని ఇవ్వాలని ప్రభుత్వం నిశ్చయించింది.

రోల్డుగోల్డు, గోల్డు కవరింగ్ ఆభరణాలు తయారుచేసేవారికికూడా డీలర్ల లైసెన్సులు ఇస్తారు. డీలర్ల లైసెన్సు పొందినందువల్ల, ఆభరణాలను కరిగించినప్పుడు మంచి బంగారం తీసుకోవడానికి బంగారం నియంత్రణా నిబంధనలకు లోబడిఎవరైనా బంగారాన్ని అమ్మినప్పుడు కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుంది. ఇలామంచి బంగారం రావడానికి వారికి అవకాశాలు లభిస్తున్నదిగనుక రోల్డుగోల్డు, గోల్డు కవరింగు ఆభరణాలను తయారుచేసేవారిని పారిశ్రామిక వినియోగదారులుగా పరిగణించడం జరుగదు. హత్తి బంగారం గనుల నుంచి తయారై వచ్చే సువర్ణాన్ని కొనడానికి అవకాశం ఇవ్వరు.

న్యూస్‌ప్రింట్ కోటా తగ్గించక తప్పదు

కేంద్ర సమాచారమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

న్యూస్ ప్రింట్ కేటాయింపు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న కొత్త విధానంవల్ల పెద్ద పత్రికలకు దెబ్బతగులుతుందని సమాచార మంత్రి శ్రీ సత్యనారాయణ్ సిన్హా నేడు ఇక్కడ పత్రికా గోష్ఠిలో అంగీకరించారు.

న్యూస్ ప్రింట్ కేటాయింపు విధానాన్ని వివరించడానికిగాను శ్రీ సిన్హా పత్రికా గోష్ఠిని ఏర్పాటు చేశారు. అయితే విలేఖరులకు. మంత్రికి మధ్య 45 నిమిషాలసేపు తీవ్ర తర్జనభర్జనలు జరిగాయి, పత్రికలకు న్యూస్‌ప్రింట్ కోటాను పెంచాలని, న్యూస్‌ప్రింట్ దిగుమతులకుగాను విదేశ మారక ద్రవ్యాన్ని మరింత కేటాయించాలని విలేకరులు కోరారు.

పత్రికల చిక్కుల విషయం తమకు తెలుసునని, అర్థంచేసుకుంటున్నామని శ్రీ సిన్హా అన్నారు. అక్షరాస్యుల సంఖ్య పెరిగిపోతున్నందున పత్రికలు చదివే వాళ్ళ సంఖ్యఎక్కువ కావడంవల్ల అలాగే జరుగుతుందని అన్నారు. పత్రికలు 'ఇన్ని' కంటె ఎక్కువ అమ్మకూడదన్న నిషేధం అమలు జరపవలేమన్నారు. కనీసం ఇప్పటి మాదిరైనా న్యూస్‌ప్రింటును పరపరా చేయడానికి ప్రయత్నిస్తామని మంత్రి హామీఇచ్చారు.

పత్రికలవారు ఆర్థిక మంత్రిని కూడా కలుసుకుని విజ్ఞాపనచేస్తే బాగుంటుందని శ్రీ సిన్హా సూచించారు. చిన్న పత్రికలకు, మధ్యతరహా పత్రికలకు సహాయం చెయ్యాలని ప్రభుత్వం లక్షిస్తున్నదని. అందువల్లనే అట్టి పత్రికలకు కోటాను తగ్గించలేదని ఆయన వివరించారు. 500 టన్నులకంటె తక్కువ వాగిశాన్ని ఉపయోగించే పత్రికలకు కోత వర్తించదు.

1962-63 సంవత్సరంలో 90 వేల టన్నుల వాగిశాన్ని దిగుమతి చేసుకున్నామని మిగులువాగితం 6 వేల టన్నుల వరకు వుండేదని, ఇప్పుడు 90 వేల టన్నుల వాగిశాన్ని దిగుమతి చేసుకున్నప్పటి మిగులు వాగితం లేదు గనుక ఆ తరుగును ఎలాగైనా పూడ్చుకొనవలసివస్తున్నదని మంత్రి తెలియజేశారు.

"నేను పత్రికల మనిషిని. మీకోసం పోట్లాడుతున్నాను. మరికొంత విదేశ మారకద్రవ్యంకోసం ప్రయత్నిస్తున్నాము. వస్తే కొంతవరకు చిక్కులు తీరవచ్చు"

న్యూస్‌ప్రింట్ వాగిశాన్ని దిగుమతి చేసుకోవడానికిగాను యేటా ఆరుకోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. గత రెండు సంవత్సరాలుగా ఇదేవర్ధతి కొనసాగుతున్నది.

మూడవ ప్రణాళిక వైద్యవిద్యా లక్ష్యాలను అధిగమించినట్టు

సుశీలానయ్యార్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

ఆరోగ్య మంత్రిత్వశాఖకు చెందిన 22 లక్షల రూపాయల వద్దులను లోక్ సభ నేడు ఆమోదించింది.

మూడవ ప్రణాళికలో వైద్యవిద్యా లక్ష్యాన్ని యిదివరకే అధిగమించటం జరిగిందని అంకముముందు చర్చకు సమాధానం చెబుతూ శ్రీమతి సుశీలా నయ్యర్ వెల్లడించారు. మూడవ ప్రణాళికలో 75 కళాశాలలలోను, 8వేల మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించాలని అంచనా వేయటం జరిగింది. దేశంలో ఇప్పుడు 79 కళాశాలలుఉన్నాయి.గతసంవత్సరం వెయ్యిమంది విద్యార్థులకు పైగా, ప్రవేశం కల్పించటం జరిగిందని ఆమె చెప్పారు

బడ్జెట్ వద్దులపై జరిగిన చర్చలో, గ్రామీణప్రాంతాలకువైద్యసహాయాన్ని అందచేయవలసిన అవసరాన్ని గూర్చి అనేకమంది సభ్యులు విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాలలో సీటీసరఫరా కార్యక్రమాలను చురుకుగా అమలు పరచమని వారు కోరారు.

ప్రస్తుతం దేశంలో 3,879 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయని, మూడవ ప్రణాళికా కాలాంతానికి, 5 వేల డెవలప్‌మెంట్ బ్లాకులలోను ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పాలని ఆశిస్తున్నామని శ్రీమతి నయ్యర్ చెప్పారు.

గ్రామీణ ప్రాంతాల నీటి సరఫరా కార్యక్రమాలను మంజూరుచేయటంలో జాప్యం జరుగుతోందనే ఆరోపణను ఆమె ఖండించారు.

అంటువ్యాధుల నివారణకు తీసుకున్న చర్యలను ఆమె వివరించారు.

షేక్ అబ్దుల్లా విడుదల కాశ్మీర్‌లో విచ్ఛిన్నకర శక్తులకు దోహదకరం

హిందూమహాసభ అధ్యక్షుని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (పి.టి.ఐ)

షేక్ అబ్దుల్లా విడుదలవల్ల "కాశ్మీర్‌లోని విచ్ఛిన్నకర శక్తులు బలపడగలవు" అని హిందూ మహాసభ అధ్యక్షుడు శ్రీ దేశపాండే నేడు హెచ్చరిక చేసారు.

షేక్ అబ్దుల్లా విడుదల "ఎంత మాత్రం వాంఛనీయం కాదు" అని అంటూ "ఈ విషయంలో నిర్ణయం జరిగినట్టు తనకు తెలియదని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి చేసిన ప్రకటనలో నమ్మకం కుదరడం లేదు. షేక్ అబ్దుల్లాను విడుదల చేసే విషయం కాశ్మీర్ ప్రభుత్వం చాలాకాలంగా యోచిస్తున్నది.కేంద్రం ఈ విషయంలో ఆదేశాలు జారీచేసింది" అని శ్రీ దేశపాండే అన్నారు.

"ఇప్పుడైనా జోక్యం చేసుకొని జమ్మూ. కాశ్మీర్ రాష్ట్రంలో అత్యవసర పరిస్థితి ప్రకటించి పరిపాలనను చేపట్టవలసిందిగా శ్రీ దేశపాండే కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

అంకాలేశ్వర్ గని సిబ్బంది కార్మికుల సమ్మె విరమణ

సూరత్, ఏప్రిల్ 2 (పి. టి. ఐ)

అంకాలేశ్వర్‌లోని నూనె, సహజ వాయువుల కమిషన్ సిబ్బంది జీతాల సమస్య నేడు పరిష్కారమైనది ప్రాజెక్టు అలవెన్సు ఇవ్వనిదే జీతాలు తీసుకుండేది లేదని నిన్న సిబ్బంది స్పష్టం చేశారు.

ప్రాజెక్టు అలవెన్స్ విషయంలో ఎట్టి చిక్కులు లేవని, నూనెగనులవద్ద నిర్మించిన కాలనీ ఇళ్లను వాడుకోవడం బట్టి ఇంటిఅద్దె అలవెన్సు ఇవ్వడం ఆధారపడి ఉంటుందని నూనెగనుల అధికారి ఒకరు చెప్పారు.

సిబ్బంది నేడు సమ్మె విరమించారు.

బాలికల హాస్టల్‌కు ప్రారంభోత్సవం

నెల్లూరు, ఏప్రిల్ 2

మీసమ్మ సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్‌కు పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ ఎ.సి సుబ్బారెడ్డి నేడు ప్రారంభోత్సవం చేశారు.

సాంఘిక సంక్షేమమంత్రి శ్రీ అప్పారావు అధ్యక్షత వహించారు.

ఆంధ్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ సంజీవరెడ్డి ప్రసంగించారు.

నేపాల్, భారత ప్రభుత్వాల ప్రతినిధులతో ఆడిట్ పార్టీ త్వరలో ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 2

వివిధ సెంట్రల్ ఎక్సైజ్ కలక్టరేట్లకు ఎక్సైజ్ పన్నుల మదరాసై వచ్చిన అభ్యర్థనలను పరిశీలించి తగిన చేయడానికి నేపాల్ భారత ప్రభుత్వాల ప్రతినిధులతోకూడిన ఒక ఆడిట్ పార్టీ త్వరలోనే ఏర్పాటు చేయబోతున్నట్టు శ్రీమతి తారాశేశ్వరిసిన్హా, శ్రీ మహేశ్వర్ నాయక్‌కు లోక్‌సభలో నేడు వ్రాతమూలకంగా యిచ్చిన సమాధానంలో పేర్కొన్నారు.

పత్రికలకు న్యూస్‌ప్రింట్ కోటా తగ్గింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

వార్తా పత్రికలకు, ఇతర పత్రికలకు ప్రతి ఏటా యిచ్చే కోటాలపై 7 1/2 శాతం నుండి 15 శాతం వరకు కోతలను ప్రతిపాదించి 1964-65 సంవత్సరపు న్యూస్ ప్రింట్ దిగుమతి విధానాన్ని నేడు ప్రకటించారు.

సమాచార ప్రసార శాఖా మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా, నేడు లోక్ సభకు సమర్పించిన అధికార ప్రకటనలో స్వల్ప హర్దుబాట్లకు లోనై, యీ క్రింది విధంగా కోతలను ప్రతిపాదించారు.

1000 టన్నులకు మించి వార్షిక కోటా కలవారి విషయంలో 12 1/2 శాతం, 750 నుండి 1000 టన్నుల వరకు కోటా కలవారి విషయంలో 10 శాతం, 500 నుండి 750 టన్నుల కోటా కలవారి విషయంలో 7 1/2 శాతం, 25 టన్నులకు మించిన గ్లేజ్డ్ న్యూస్‌ప్రింట్ కోటాపై 15 శాతం.

దినపత్రికలు కాని ఇతర కొత్త పత్రికలకు న్యూస్‌ప్రింట్ కేటాయించబడదు. వార్తా పత్రికలు, ఇతర కొత్త పత్రికలు ప్రచురించడానికి, గొలుసువార్తా పత్రికలకు, గ్రూపులకు, న్యూస్‌ప్రింట్ కోటా కేటాయించబడదు.

కొత్త వార్తా పత్రికలు అభివృద్ధి చెందడానికి, వాటికి ప్రాథమిక కోటాను కేటాయిస్తారు. ప్రచురణను మొదలు పెట్టిన మొదటి మూడు నెలలలోను పరాపరిని రోజుకు 8 పేజీలుగల 5 వేల ప్రతులనుఅచ్చువేసుకోవడానికిసరిపోయే న్యూస్‌ప్రింట్‌ను యీ పత్రికలకు కేటాయిస్తారు.

కొత్తగూడెంలో కాలేజీ స్థాపన

కొత్తగూడెం, ఏప్రిల్ 2 (పి.టి.ఐ.)

కొత్తగూడెంలోని శ్రీ రామచంద్ర హయ్యర్ సెకండరీ స్కూల్ భవనంలో 1964-65 నుండి సైన్స్ ఆర్ట్స్ కళాశాలను ప్రారంభించడానికి ఉస్మానియా యూనివర్సిటీ అనుమతించింది.

గత జూన్ నెలలో ఉస్మానియా యూనివర్సిటీ తనిఖీ బృందం ఇక్కడికి వచ్చి భవనాన్ని పరిశీలించి తగు సిఫార్సులు చేసింది.

శ్రీ రామచంద్రా ఆర్ట్స్, సైన్స్ కాలేజీ పేరిట నెలకొంటున్న ఈ కాలేజీలో 1964 జూన్‌నుండి పి.యు.సి. తరగతులు ప్రారంభమౌతాయి.

అల్పసంఖ్యాకవర్గాల విషయంలో దృఢ వైఖరి అవశ్యకత

ప్రభుత్వానికి శ్రీ యస్. యమ్. జోషీ విజ్ఞప్తి

బొంబాయి, ఏప్రిల్ 2 (పి.టి.ఐ.)

ఉభయ దేశాలలోని అల్పసంఖ్యాక వర్గాల సమస్య విషయంలో "ఆచరణయుక్తమైన దృఢవిధానంతో" హోం మంత్రుల సమావేశంలో పాల్గొనవలసిందని పి యస్.పి. అధ్యక్షుడు శ్రీ యస్. యమ్. జోషీ నేడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అట్టివైఖరికే అవలంభించనిపక్షంలో ఈ సమావేశం మరీ తీవ్రమైన దుష్పరిణామాలకు దారితీయగలదని ఆయన హెచ్చరిక చేసారు.

భారతదేశానికి తరలివచ్చిన శరణార్థుల ఆస్థులకు రక్షణమే పూర్తిపరిహారం చెల్లించడానికి, అక్రమంగాభారతదేశంలోనికి వలస వచ్చిన పాకిస్తానీల తిరిగి రప్పించుకోవడానికి పాకిస్తాన్ అంగీకరించాలని ఇండియా గట్టిగా కోరాలని ఆయన అన్నారు.

ఈ కనీసమర్యాదల విషయంలో నైనా ఇండియా పట్టుదల వహించని పక్షంలో తత్ఫలితంగా కలిగే దుష్పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించ వలసి ఉంటుందని శ్రీ జోషీ అన్నారు.

చర్మ వ్యాధుల వ్యాప్తి నిజంకాదు

లోక్ సభలో సుశీలానయ్యార్ ఖండన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (పి.టి.ఐ)

గజ్జి మొదలైన చర్మవ్యాధులు విస్తృతంగా బొంబాయి, ఢిల్లీ, కలకత్తా వంటి పెద్ద నగరాలలో వ్యాపిస్తున్నవనే విషయాన్ని కేంద్ర ఆరోగ్య శాఖమంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ నేడు లోక్ సభలో ఖండించారు.

శ్రీ వి. యస్. పాండే ప్రశ్నకు మంత్రిజవాబుచెబుతూ, గజ్జివంటి చర్మవ్యాధి అసాధారణమైనది కాదనీ, చికిత్సకు అన్ని ఆస్పత్రులలో వసుపాయాలు కలవని అన్నారు.

ఈ వ్యాధికి కారణాలు ఏమిటో నిర్ణయం కానందున, నిరోధక చర్యలు గైకొనే ప్రశ్న ఉత్పన్నంకాదని ఆరోగ్య శాఖమంత్రి పేర్కొన్నారు.

విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించే యత్నం

భోపాల్, ఏప్రిల్ 2

భారీ విద్యుత్ పరికరాలఫ్యాక్టరీలో ఉత్పత్తిని పునః ప్రారంభించడానికి అంచలవారీకార్యక్రమాన్ని రూపొందించారని, దానిని అమలు జరిపేవిషయమై అధికారులు పరిశీలన జరిపారని తెలుస్తున్నది.

ఫ్యాక్టరీని మూసివేసి ఇప్పటికి నాలుగు రోజులైనది. 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఫ్యాక్టరీ ప్రాంతంలో ప్రశాంతంగానే గడచిపోతోన్నది ఫ్యాక్టరీలోముఖ్యమైన కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రజాస్వామ్యం సోషలిజం పండలి

బొంబాయి, ఏప్రిల్ 2

ప్రజాస్వామ్యం సోషలిజం మండలి ప్రారంభ సమావేశానికి కేంద్ర మాజీ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అధ్యక్షత వహిస్తారు. ఈ నెల 9 వతేదీన జరిగే సమావేశంలో, ప్రధాని శాసనం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా [illegible]

అశోక్ మెహతా [illegible]

శ్రీ రామకృష్ణజాజూ, డాక్టర్ అమల్ దేశాయ్(పి.ఎస్.పి.), శ్రీ ఎం. హారిస్ (పి.ఎస్.పి.), శ్రీ భవాన్‌జీ అర్జున్ ఖండ్జి (బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు), శ్రీ వి. బి. కర్ణిక్, శ్రీ డి. కె. కుంటే (కాంగ్రెస్), శ్రీ జి. ఎల్. మెహతా, ప్రొఫెసర్ ఎ. బి. షా, శ్రీ శాంతిలాల్ షా (కాంగ్రెస్), మొదలైన 18 మంది స్థానిక సభ్యులతో యీ మండలిని ఏర్పాటు చేస్తారు.

దాతార్ కుమారుని పరువునష్టం దావా

న్యూఢిల్లీ ఏప్రిల్ 2 (పి. టి. ఐ)

పోలోశాఖ స్టేట్ మంత్రిగా పని చేసిన స్వర్గీయ బి. ఎస్. దాతార్ అవినీతికి పాల్పడినట్టు ఆరోపణలు చేసిన ఒక పత్రికపై ఆయన కుమారుడొకరు పరువునష్టం దావా వేసినట్టు స్పీకర్ శ్రీ హుకుంసింగ్ నేడు లోక్ సభలో వెల్లడించారు.

సోషలిస్ట్ సభ్యుడు శ్రీ రామ్‌సేవక్ యాదవ్ తాను ఇచ్చిన కాల్ అటెన్షన్ నోటీసులపై మాట్లాడడానికి ప్రయత్నించిన మీదట స్పీకర్ హుకుంసింగ్ పై విషయంచెప్ప అనుమతిని నిరాకరించారు.

డాంగేకు ఉత్కళ కమ్యూనిస్టుపార్టీ మద్దతు

భువనేశ్వర్, ఏప్రిల్ 2

కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే సుమారు 40 ఏళ్ళక్రితం ఒక లేఖను వ్రాశారని ఆరోపించి, పార్టీ నాయకత్వాన్ని దూషిస్తూ, పార్టీలోని ఒక వర్గంవారు ఇటీవల జారీచేసిన బహిరంగ ప్రకటనలు పార్టీలో చీలికలు కల్పించి, ఐకమత్యాన్ని విచ్ఛిన్నం చేయడానికి ఉద్దేశించబడిన బహిరంగ చర్యలనిఉత్కళ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ అభిప్రాయాన్ని వ్యక్తపరిచింది.

నిన్న జరిగిన పార్టీ సమావేశంలో ఆమోదించిన తీర్మానాన్ని నేడు పత్రికల వారికి విడుదల చేశారు.

కొత్తగూడెంలో వైస్ అడ్మిరల్ కటారి

కొత్తగూడెం, ఏప్రిల్ 2

రోడ్డురవాణా కార్పొరేషన్ (ఆర్. టి. సి.) చైర్మన్ వైస్ అడ్మిరల్ కటారి రెండురోజుల పర్యటన కార్యక్రమంపై ఇక్కడికి వచ్చారు. తెలంగాణా డివిజనల్ కంట్రోలర్ శ్రీ సుబ్రహ్మణ్యం, సూపర్‌వైజర్ శ్రీ ఉమామహేశ్వరరావు, అసిస్టెంట్ మెకానికల్ ఫోర్మన్ శ్రీ శాస్త్రిరావు ప్రభృతులు శ్రీ కటారి వెంట వర్యటించారు.

కొత్తగూడెం డిపోలో జరుగుతున్న పనివట్ల ఆయన హర్షం వ్యక్తపరిచారు.

నేటి ఉదయం ఆయన భద్రాచలం వెళ్లారు.

సమన్

ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతము) సహకార సంఘముల చట్టము XVI 1952 కమగుణ్యముగా చేయబడిన రూలు 87 (2) ప్రకారము అర్బిట్రేటర్: శ్రీ సి. హనుమయ్యరెడ్డి A. R. C No. 75/64L

శ్రీ వికృత

ప్రధాని నెహ్రూ ఈజిప్టు సందర్శించే సూచన

జనరల్ చౌధురి ద్వారా తిరిగి నాసర్ ఆహ్వానం

కైరో, ఏప్రిల్ 2(పి టి ఐ.)

ఐక్య అరబ్ రిపబ్లిక్ వచ్చి విశ్రాంతి గైకొనవలసిందిగా ప్రధాని నెహ్రూను ప్రెసిడెంట్ నాసర్ తిరిగి ఆహ్వానించారు.

ఐక్య అరబ్ రిపబ్లిక్‌లో గత వారం సుహృద్భావ పర్యటన జరిపిన భారత సాయుధ దళాల ప్రధానాధికారి జనరల్ జె. యన్. చౌధురి ద్వారా ఈ ఆహ్వానం పంపారు.

ప్రధాని నెహ్రూ ఐక్య అరబ్ రిపబ్లిక్ సందర్శించే విషయమై తీవ్ర పరిశీలన జరుగుతున్నదని అభిజ్ఞవర్గాలవారు పేర్కొంటున్నారు. అయితే పర్యటన తేదీలు నిర్ణయం కాలేదు.

ఆసియా ఆఫ్రికా సమైక్య సాధక సంఘ సమావేశానికి హాజరైన భారత ప్రతినిధి వర్గం నాయకుడు డాక్టర్ శారాచంద్ను కలిసికొన్న సందర్భంలో ఈజిప్టు ప్రముఖ విద్యావేత్త డాక్టర్ టి. హుసేన్ శ్రీ నెహ్రూ ఆరోగ్య పరిస్థితిగురించి వాకబు చేసారు.

హోమ్ మంత్రుల సమావేశానికి భారత ప్రతినిధివర్గం

అస్సామ్, బెంగాల్ ముఖ్యమంత్రులకు స్థానం లభించే సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (పి.టి ఐ)

ఉభయదేశాలలో మత సామరస్య సాధనకై తగుచర్యలను రూపొందించే విషయమై చర్చించే నిమిత్తం ఏర్పాటు అవుతున్న భారత-పాకిస్తాన్ హోమ్ మంత్రుల సమావేశంలో శ్రీ నందా నాయకత్వాన పాల్గొననున్న భారత ప్రతినిధి వర్గంలో విదేశీ వ్యాపారాలు, దేశీయాంగవ్యవహారాల శాఖ ప్రతినిధులు, అస్సామ్, పశ్చిమ బెంగాల్ త్రిపురా ప్రభుత్వాల ప్రధానకార్యదర్శులు సభ్యులుగా ఉంటారని తెలుస్తున్నది

పాకిస్తాన్‌లోని భారత హైకమిషనర్ శ్రీ పార్థసారథి ఢాకాలోని డెప్యూటీ హైకమీషనర్ శ్రీ యస్. కె చౌధురీ కూడా ఈ ప్రతినిధి వర్గంలో సభ్యులుగా ఉంటారు.

కేంద్ర హోమ్ శాఖ కార్యదర్శి శ్రీ వి. విశ్వనాథన్ హోం మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ యల్. పి. సింగు కామన్వెల్త్ వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ పి. యస్. ఝా విదేశాంగశాఖలోని పాకిస్తాన్ వ్యవహారాల విభాగం ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొంటారు.

అయితే ప్రతినిధివర్గంలో ఎవరెవరు సభ్యులుగా ఉండాలనే విషయంపై తుదినిర్ణయం ఇంకా జరగలేదు. అస్సాం బెంగాల్ ముఖ్యమంత్రులకు కూడా స్థానం లభించే అవకాశం లేకపోలేదు. ఈ విషయంలో అధికారప్రకటన ఈ నెల 6వ తేదీన వెలువడుతుంది పాక్ ప్రతినిధివర్గం ఈ నెల 6వ ఢిల్లీకి వస్తుంది.

షియా సభ అధ్యక్షుడుగా హుసేన్ భాయ్ ఎన్నిక

బొంబాయి, ఏప్రిల్ 2

1964-65 సంవత్సరానికిగాను షియా సభకు శ్రీ హుసేన్ భాయ్ లాల్జీ అధ్యక్షుడుగా ఎన్నికైనారు. షియా వార్షిక మహాసభలు వచ్చే ఏప్రిల్ 11వ తేదీన లక్నోలో జరుగుతాయి. షియా సభ మహారాష్ట్రశాఖ పై విషయాలు ప్రకటించింది.

గుంటూరు పొగాకు కార్మికుల సమ్మె విరమణ

గుంటూరు, ఏప్రిల్ 1 (పి. టి. ఐ)

రోజు వారీ వేతనాలను పెంచమని కోరుతూ గుంటూరు చుట్టుప్రక్కల వున్న పెక్కు పొగాకు కంపెనీలలో పని చేయు కార్మికులు సుమారు 25 వేల మంది నిరవధికంగా కొనసాగిస్తూన్న సమ్మెను నిలుపుదల చేసారు.

వారు రేపటి నుండి పనిలో ప్రవేశిస్తారు.

కార్మికుల ప్రతినిధులు, మేనేజిమెంట్ల మధ్య కుదిరిన ఒప్పందం దృష్ట్యా కార్మికులకు రోజువారీగా ఇచ్చే వేతనానికి ఈ ఏడాది అదనంగా 20 నయాపైసల చొప్పున, వచ్చే నవంబరు 5 నయాపైసలు చొప్పున తర్వాత సంవత్సరాలలో 4 నయాపైసల చొప్పున ఇవ్వడానికి పొగాకు కంపెనీల పాలక వర్గాలు అంగీకరించాయి. మురా కార్మికుల వేతనాలను 19 శాతానికి పెంచడానికి కూడా పాలక వర్గాలు అంగీకరించాయి.

ఈ ఒప్పందంపై పాలక వర్గాల తరపున శ్రీ వై. కె. ఎస్ ప్రకాశరావు, కార్మికుల తరపున శ్రీ కె. మల్లయ్య లింగం సంతకాలు చేసారు

పండుగి సెలవులు, బోనస్ వ్యవహారాల విషయంలో అమలులోవున్న యథాతథ పరిస్థితిని కొనసాగించడానికి పాలక వర్గాలు, కార్మికుల ప్రతినిధులు అంగీకరించారు.

ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెస్ స్థాపన

చీరాల సమావేశం నిర్ణయం

నిడుబ్రోలు ఏప్రిల్ 2 (పి టి ఐ)

ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక కాంగ్రెస్ పేరిట తన కార్యకలాపాలను రాష్ట్రవ్యాప్తంగా కొనసాగించ దానికి ఆంధ్ర చేనేత కాంగ్రెస్ ఇటీవల జరిగిన చీరాల సమావేశంలో నిశ్చయించింది. సంస్థ అధ్యక్షులు శ్రీ టి కోటేశ్వరయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు ఆంధ్ర చేనేత కాంగ్రెస్ ప్రస్తుతం పాత ఆంధ్ర రాష్ట్రంలోని సర్కార్, రాయలసీమ జిల్లాలలో పనిచేస్తున్నది.

చౌకధరకు బియ్యం సరఫరా

జిల్లా అధికారులతో శ్రీ వేపా చర్చలు

కాకినాడ, ఏప్రిల్ 2

ప్రజలకు బియ్యాన్నిలో 58 నయాపైసల వంతున అమ్మడానికి గైకొనవలసిన చర్యలను గురించిచర్చించడానికి గాను జిల్లా కలెక్టర్ డాక్టర్ రామ్. కె. వేపా తూర్పుగోదావరి జిల్లాకు చెందిన అధికార, అనధికార ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటుచేశారు

కాకినాడలోనూ, రాజమండ్రిలోనూ రోజుకు 20 టన్నుల బియ్యం అవసరమని కలెక్టరు వివరించారు. చిల్లర వర్తకులు కిలో 58 నయాపైసలకు అమ్మేటట్టు మిల్లర్లు బియ్యం అమ్మాలని కలెక్టరు వివరించారు. ప్రభుత్వం పన్నును 40 నుంచి 20 శాతానికి తగ్గించినందున మిల్లర్లు బియ్యం సరఫరా చేయడంలో చిక్కు ఉండదని కలెక్టరు ఆశాభావం వ్యక్తపరిచారు.

ప్రభుత్వం ప్రొక్యూర్‌మెంట్ రేటును అదే కారణంపై పెంచిన దన్నారు. కలెక్టరుప్రతిపాదనకుమిల్లర్లు అంగీకరించారు.

బొంబాయి మేయర్‌గా డాక్టర్ దిఘ్గి ఎన్నిక

బొంబాయి, ఏప్రిల్ 2

కాంగ్రెస్ కౌన్సిలర్ డాక్టర్ వి. పి దిఘ్గి 1964-65 సంవత్సరానికి బొంబాయి మేయర్‌గా ఎన్నికైనారు

కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో యీ ఎన్నిక జరిగింది డాక్టర్ దిఘ్గి తన సమీప ప్రత్యర్థిని 45 వోట్ల తేడాతో ఓడించారు.

డాక్టర్ దిఘ్గికి 78 వోట్లు వచ్చాయి. శ్రీ అర్. కె భారత్ (రిపబ్లికన్) కు 29 వోట్లు, శ్రీమతి మృణాలగోర్తేకు వి. ఎస్. పి: ఎస్. పి. నామినేట్ చేసింది.) 18 వోట్లు వచ్చాయి.

జనసంఘ్ గ్రూపుకుచెందిన నలుగురు సభ్యులు వోటింగులో పాల్గొనలేదు. ముస్లింలీగ్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ అభ్యర్థికి వోటుచేశారు.

పెద్ద వ్యాపార వర్గాలకు లాభాలు తెచ్చే విధానం

లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యుని విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (పి. టి. ఐ.)

దేశీయ విదేశీయ గుత్త పెట్టుబడిదారులకు ప్రయోజకరంగా ఉండే పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తున్నదని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ దినేన్ భట్టాచార్య నేడు లోక్‌సభలో నిశితంగా విమర్శించారు.

పారిశ్రామిక విధాన తీర్మానానికి ఈ వైఖరి పూర్తిగా విరుద్ధమని ఆయన అన్నారు.

పరిశ్రమల మంత్రిత్వశాఖ వద్దతులపై చర్చను ప్రారంభిస్తూ పెద్ద పెట్టుబడిదారులు వివరీతంగా లాభాలను పొందుతుండగా, కొద్దిపాటిసంస్థల నిర్వహణే కష్టసాధ్యంగా పరిణమించిందనే తన వాదానికిసమర్థనగా ఆయనగణాంక వివరాలను ఉదహరించారు.

ప్రభుత్వం ఇన్ని విధాలుగా పడుపాయాలను కల్పించినా భారీ పారిశ్రామిక సంస్థలవారు తదనుగుణంగా ఉత్పత్తిని పెంచడానికి కృషిచేయలేదనీ, ప్రణాళికా పురోగతిమధ్యాంతర పరిశీలనలో, పెక్కురంగాలలో లక్ష్యసాధనవైఫల్యం వుట్టపడినదని ఆయన అన్నారు.

పశ్చిమబెంగాల్‌లోని స్థానిక యువకులకు, శరణార్థులకు ఉపాధి కల్పనకై పరిశ్రమల మంత్రిత్వశాఖ ప్రభుత్వాన్ని ఆర్థిస్తూ ఆయన ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

ఒరిస్సాలో ప్రభుత్వ రంగంలో సిమెంట్ ఫ్యాక్టరీని నెలకొల్పాలని ఆ రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ సభ్యుడు కోరారు.

శ్రీ వి. బి. గాంధీ ప్రసంగిస్తుండగా సభ రేపటికి వాయిదా పడింది.

థామస్ కాలధర్మం

(1 వ పేజీ తరువాయి)

ఖనన సంస్కారం జరుపుతారు.

జీవిత సంగ్రహం

శ్రీ దొరై పాండ్యన్ థామస్ "హైదరాబాద్ బులెటిన్" పత్రిక విలేకరిగా 35 సంవత్సరాల క్రితం జర్నలిజంలో ప్రవేశించారు. అప్పుడు మేజర్ కెమరాన్ ఆ పత్రిక ఎడిటర్‌గాను, శ్రీ దొరై థామస్ సోదరుడు స్వర్గీయ ఎ యఫ్. థామస్ జాయింట్ ఎడిటర్‌గాను పని చేస్తున్నారు.

హైదరాబాద్ బులెటిన్ పత్రిక మూసివేసిన తర్వాత శ్రీ దొరై థామస్ దక్కన్ క్రానికల్ పత్రికలో విలేకరిగా చేరారు.

స్వర్గీయ కె యస్. రాజగోపాల్ అప్పుడు దక్కన్ క్రానికల్ పత్రిక మేనేజింగు ఎడిటర్ స్వర్గీయ వి. ఆర్. చారి ఎడిటర్‌గా ఉండేవారు. శ్రీ దొరై థామస్ నిరంతర పరిశ్రమ చేస్తూ, వృత్తిపట్ల అత్యంత ఉత్సాహం ప్రదర్శించి స్పోర్ట్స్ కరస్పాండెంట్‌గా, రిపోర్టర్‌గా, సబ్ ఎడిటర్‌గా, వివిధ విభాగాలలో పనిచేశారు దక్కన్ క్రానికల్ వారపత్రికగా ఉన్న రోజులలో ఆయన ఒక్కొక్కప్పుడు రోజుకు 20 గంటలు పనిచేసే వారు శ్రీ రాజగోపాల్, శ్రీచారి మరణానంతరం శ్రీ దొరై థామస్ సీనియర్ సబ్ ఎడిటర్ స్థానం ఆక్రమించి పత్రిక అభివృద్ధికి అవిరళ కృషిసల్పారు. శ్రీ దొరై థామస్ సంగీతంలో కూడా ప్రావీణ్యం సంపాదించారు. ఆయన ఆజన్మాంతం బ్రహ్మచారిగా ఉన్నారు.

శ్రీ దొరై థామస్ మృతికి 'దక్కన్ క్రానికల్,' 'ఆంధ్రభూమి' పత్రికల యజమానులు, ఇతర సహచరులు దుఃఖిస్తున్నారు.

మద్రాసు రేవులో ఎద్దుల బండ్లవాళ్ళ సమ్మె

మద్రాసు, ఏప్రిల్ 2 (పి.టి.ఐ)

మద్రాసు హార్బరు వద్ద నిన్న సమ్మె ప్రారంభించిన ఎద్దుల బండ్లవాళ్లు ఇంకా సమ్మెను విరమించలేదు.

సంతానం కమిటీ నివేదిక పార్లమెంటుకు సమర్పణ

(1వ పేజీ తరువాయి)

శాసనసభ్యులు తమకు మంత్రులతో గల సాన్నిహిత్యాన్ని పురస్కరించుకొని వ్యాపారస్తులకు, పారిశ్రామికవేత్తలకు వర్తిస్తున్న లైసెన్సులు సంపాదించిపెట్టడానికి పూనుకొంటున్నారన్న "వదంతులను" గురించి కూడా కమిటీ తమ నివేదికలో ప్రస్తావించింది.

శాసన సభలు ప్రవర్తనా నియమావళిని రూపొందించాలని ఏ సభ్యుడైనా ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లయితే సభా హక్కుల సంఘం దర్యాప్తు చేయాలని కమిటీ సూచించింది.

శాసన సభ్యులకు ప్రవర్తనా నియమావళిని రూపొందించడంలో క్రింది రెండు అంశాలను ముఖ్యంగా దృష్టిలో పెట్టుకోవాలని కమిటీ స్పష్టపరచింది ప్రైవేటు సంస్థల పనిచూస్తున్న శాసన సభ్యులు ఆ విషయాన్ని ప్రకటించాలి. తమ యజమానులకు సంబంధించిన పని విషయంలో మంత్రులను కాని, అధికారులను కాని చూడకూడదు తమ యజమానుల ప్రయోజనాలకు సంబంధించిన డిమాండ్లపై వోటుచేయకూడదు.

శాసన సభ్యులు ఎట్టి పరిస్థితిలోను ప్రతిఫలంకోసంలేక నష్టప్రయోజనాల కోసం ఏ ప్రైవేటు వ్యక్తి ప్రయోజనాలకై యత్నించరాదు ప్రభుత్వం నుండి వారికిసాలభ్యాలు కల్పించేందుకై కృషి చేయరాదు.

పార్టీలకు కంపెనీ విరాళాల నిషేధం

రాజకీయ పార్టీలకు, ప్రయోజనాలకు కంపెనీల విరాళాలను పూర్తిగా నిషేధించాలని కమిటీ సూచించింది

రాజకీయ పార్టీలు ఎన్నికల నిమిత్తం విధుల సేకరణ కఠినమైన నియమాలకు అనుగుణంగాఉండాలనిసూచిస్తూ శాసనపైన పేర్కొన్న నిషేధం వల్ల పరిస్థితి మెరుగు పడగలదని కమిటీ అభిప్రాయపడుతున్నది.

రాజకీయ పార్టీలు జమ. ఖర్చు లెక్కలు చూపాలి

రాజకీయ పార్టీలు తమ జమ ఖర్చు లెక్కలను క్రమబద్ధంగా నిర్వహించాలని వార్షిక ఆడిట్ రిపోర్టులను ప్రకటించాలని కమిటీ సిఫార్సుచేసింది. అలా చేయడంలో విఫలమైన పార్టీలకు ఎలక్షన్ కమిషన్, పోస్టల్ అధికారులు బాంకుల పరిగణన రద్దుచేయాలనికూడా కమిటీ సూచించింది.

రాజకీయ ప్రయోజనాలకై విరాళాలు సేకరించినవారు వాటిని తమ ఆడిట్ లెక్కలలో చూపాలనీ ఆదాయం పన్ను విధింపు లెక్కలలో చేర్చాలనీ కమిటీ సూచించింది.

కేంద్ర రాష్ట్ర పన్నుల సక్రమ నిర్వహణకు అవసరమైన శాసనాలు చేసేందుకు, అటువంటి విషయాలలో కోర్టు అధికార పరిమితులను నిర్ణయించే నిమిత్తం పార్లమెంటుకు అధికారాన్ని దత్తంచేస్తూ, రాజ్యాంగాన్ని సవరించాలని కమిటీ సిఫార్సు చేసింది

రాజ్యాంగంలోని 311వ నిబంధన రీత్యా ప్రభుత్వోద్యోగులకు లభించిన రక్షణ, దానికి న్యాయస్థానాలు చెప్పిన అన్వయాల దృష్ట్యా క్రమశిక్షణచర్యలు కష్టసాధ్యమైన విషయంగా పరిణమించాయి. ఇటీవల ఆ నిబంధనను సవరించిన పిమ్మటగూడా పరిస్థితి మెరుగుపడలేదు.

లంచాలు స్వీకరించడం, అవినీతి, నిజాయితీ లోపించడం మొదలుగాగల ఆరోపణలపై చర్యలు గైకొనడానికై నిబంధనలను తగినట్లుగా అనువర్తింపచేయాలి. ఐ.ఎస్. అధికారులపై చర్యలు గైకొనడంలో 314వ నిబంధన అరోధంవ. కారాదు.

లోగడ సమర్పించిన ప్రాథమిక నివేదికలోని సిఫార్సులను సంగ్రహరూపంలో కమిటీ వివరించింది. 25 సంవత్సరాల ప్రాయంలో ఉన్న ఉద్యోగులను "ఏటి కారణం చూపకుండా, ప్రత్యేకంగా ఎట్టి ప్రతిఫలం ముట్టచెప్పవలసిన" అవసరం లేకుండా నిర్బంధంగా రిటైరు కావలసిందిగా కోరే అధికారం ప్రభుత్వానికి ఉండాలని కమిటీ సూచించింది.

శిక్షాస్మృతిని సమగ్రంగా సవరించవలసిన ఆవశ్యకత

పీనల్ కోడ్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లను అవినీతి నిరోధక తత్సంబంధమైన ఇతర శాసనాలనవరణావశ్యకతను సూచిస్తూ, పన్నుల ఎగవేత, అక్రమ లాభార్జన, కల్తీ లైసెన్సువంటివాటిని అమ్ముకోవడం, ప్రజాధనం దుర్వినియోగం వంటి సంఘ వ్యతిరేక నేరాలకు దేశ శిక్షా స్మృతిలో ప్రాధాన్యం ఇవ్వాలని కమిటీ సిఫార్సు చేసింది.

దురాశకు లోనై అవినీతికి ఒడిగట్టిన సమయంలో కేవలం తమ ఉద్యోగాలే కాక, సాంఘిక గౌరవ ప్రతిపత్తులకు సైతం భంగం కలుగుతుందనే విషయం ఉద్యోగులు గుర్తించేలా చేయాలి. లంచాలు ఇచ్చేవారు కేవలం ఆ నేరానికి మద్దతు నిచ్చినవారుగా మాత్రమే కాక ప్రధానంగా నేరంచేసినవారుగా పరిగణించాలని కమిటీ సిఫార్సుచేసింది.

లైసెన్సులు, పర్మిట్లు వగైరాలు పొందే నిమిత్తం అధికారులను కలుసుకునే వ్యాపారసంస్థల ప్రతినిధులను నమోదుచేసే పద్ధతిని ఏర్పాటుచేయాలనీ ప్రభుత్వ సహాయంతోనే పౌరులను పీల్చి పిప్పిచేసే దళారులు, మధ్యవర్తులను నివారించాలని కమిటీ సూచించింది.

"బాటుగా ఆర్జించి కూడబెట్టిన ధనం" దేశంలో అవినీతికి మూలకారణమని కమిటీ ప్రకటించింది పన్నులను, స్టాంప్ డ్యూటీని తప్పించుకోనేనిమిత్తం బదిలీ దస్తావేజులలో తక్కువ విలువతో చెలామణీ చేసిన ఆస్తులను తగిన ధరలు చెల్లించి స్వాధీన పరచుకొనే నిమిత్తం ఒక కార్పొరేషన్‌ను నెలకొల్పాలని కమిటీ సూచించింది.

అక్రమ ప్రతిఫలాలు పొందాలని ఉద్దేశపూర్వకంగా అధికారవ్యవహారాల పరిష్కారంలో అధికారులు జాప్యం కల్పిస్తుంటారని పేర్కొంటూ, త్వరితగతిలో ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణకు పెక్కు చర్యలను కమిటీ సూచించింది.

అవినీతి నిర్మూలనలో పత్రికల సహకారం

అవినీతి నిర్మూలనలో పత్రికల సహకారాన్ని పొందడానికై చర్యలను కమిటీ సూచించింది. విచక్షణారహితంగా, బాధ్యతారహితంగా ఆరోపణలు చేసే పత్రికలపై తీవ్ర చర్యలను సైతం కమిటీ సిఫార్సుచేసింది.

న్యాయశాఖలో అవినీతి నిర్మూలనా మార్గం

న్యాయశాఖలో అవినీతినిర్మూలనకు, సుప్రీం కోర్టు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు తగు యంత్రాంగాన్ని రూపొందించుకోవాలని కమిటీ అభిప్రాయపడుతున్నది. అదేవిధంగా యూనివర్సిటీలలో అవినీతిని, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అంతర్విశ్వవిద్యాలయ బోర్డు తగు యంత్రాంగం ద్వారా నిర్మూలించాలని కమిటీ సూచించింది.

రక్షణశాఖ సంస్థలలో అవినీతినిర్మూలన చర్యలను వేరే మరో కమిటీ సూచిస్తుంది. ఈలోగా తాత్కాలిక చర్యలను ఈ కమిటీ సిఫార్సుచేసింది.

ప్రభుత్వోద్యోగులలో అవినీతి పరిమితి ఇథమిత్థమని నిర్వచించకపోయిన వ్యక్తికి, వివిధాంశాలపరిశీలనదృష్ట్యా అవిరళ స్థాయిలకు మాత్రమే పరిమితం కాలేదని కమిటీ అభిప్రాయం.

వివిధ రూపాలలో అవినీతి పరిమితి వివరించే గణాంక వివరాలను కమిటీ నివేదికలో పేర్కొన్నది.

ఈ సిఫార్సులను ప్రభుత్వం పరిశీలించవలసి ఉన్నదని, నేడు ఈ నివేదికను లోక్‌సభకు నివేదించిన కేంద్ర హోమ్ మంత్రి శ్రీ నందా అన్నారు.

4వ సంయుక్త వారం!

అశోక్ హైదరాబాద్ | ప్యారడైజ్ సికిందరాబాద్ | శ్రీనివాస్ వరంగల్

రోజు 3 ఆటలు : 2-30, 6-15, 9-30

2వ సంయుక్త వారం!

రోజు 3 ఆటలు : 2-30, 6-15, 9-30

1964 ఏప్రిల్ 10వ తేదీ శుక్రవారంనాడు

బ్రహ్మాండమైన విడుదల!

హోమీ వాడియా బసంత్ వాడియా బ్రదర్స్ ప్రొడక్షన్స్ వారి

'చార్ దర్ వేశ్'

ఈస్ట్‌మన్ కలర్

ప్రేమఘట్టాలు, గగుర్పాటు కలిగించే అత్యద్భుత సన్నివేశాలతో, చారిత్రక ఇతివృత్తంతో కూడిన బ్రహ్మాండమైన కలర్ చిత్రం.

ప్రొడ్యూసర్, డైరెక్టర్: హోమీ వాడియా

సంగీతం: జి. యస్. కొహ్లి

తారాగణం: ఫిరోజ్ ఖాన్, సయీదాఖాన్, నాజ్, ముక్రీ, రత్నమాల, జీవన్ కళ, అమర్ నాథ్, సుందర్, బి. యం. వ్యాస్.

జమ్‌రుడ్ (ఎయిర్ కండిషన్డ్-హైదరాబాద్) | నటరాజ (సికింద్రాబాద్)

ఇంకా:-

సాదియా (ఔరంగాబాద్) | ??? (లాతూర్) | ??? (నాందేడ్) | ??? (జాల్నా)

—కపూర్ చంద్ బ్రదర్స్ వారి విడుదల—

6 వ సంయుక్త వారం!

పెళ్ళాడే నిజాల మధ్య సంసారం ప్రపంచాన్ని నృష్టించే విచిత్ర చిత్రం—

ఎన్. ఎన్. సిప్పీ సమర్పించు

వో కౌన్ థీ?

(వయోజనులకు మాత్రమే)

రేఖా, మనోజ్ కుమార్, పెహ్లా, క్రిస్టీన్ చౌదరి ధూమల్

రాయల్ మినర్వా

హైదరాబాద్ సికిందరాబాద్

అటల సమయాలు 3-15 6-15. 9-30

—మ్యూజిక్ రిలీజ్—

ఇండియన్ నేషనల్ థియేటర్, హైదరాబాద్ సహాయార్థం

భరణీవారి

విప్రనారాయణ

నాగేశ్వరరావు, భానుమతి, రేలంగి

5-4-64 తేదీన ఉదయం 9 గంటలకు

ప్రభాత్ - హైదరాబాద్

రేట్లు : 1.00, 1.50, 2.00, 3.00

(R-1199)

ఇప్పుడు ప్రదర్శించబడుతోంది

నౌరంగ్‌లో

(ఎయిర్-కండిషన్డ్)

హైదరాబాద్

జెమినీవారి మహత్తర చిత్రం

జిందగీ

రోజు 3 ఆటలు : 3.00 6-15 9-30

నేడే 2 30 గంటలకు మ్యాట్నీతో ఆరంభం!

రాజశ్రీ ప్రొడక్షన్స్ వారి

* జయంమనదే *

సంగీతం: ఘంటసాల

ఎన్ టి రామారావు, అంజలీదేవి, ఆర్. నాగేశ్వరరావు, రేలంగి

కమల్-హైదరాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E. Editor: Gora Sastry.

గోషామహల్ శ్రీ అపహరణ కేసు

(1వ పేజీ తరువాయి)

ఇన్స్‌పెక్టర్ శ్రీ షేక్ మహమ్మద్ ఇసాక్ నాయకత్వాన సంఘటన దర్యాప్తు జరిపి నేరస్తులను పట్టుకొని ఉప్పల్‌లోని పూరి గుడిసెలో నిర్బంధంలోవున్న రోషన్ భానంనుకాపాడారు. పోలీసులు నేరస్తులను అరెస్టు చేసినవారిపైనగరశివమేజిస్ట్రేట్‌కోర్టులో చార్జి షీటు దాఖలు చేసారు. మేజిస్ట్రేట్ నేరస్తులపై చేసిన ఆరోపణలను విచారించి కేసును సెషన్సు కోర్టు విచారణకు పంపారు. స్పెషల్ పోలీసు కేసుల సెషన్సు జడ్జి శ్రీ అవధాని ఈ కేసుకు సంబంధించిన 17 మంది సాక్షుల సాక్ష్యాలను రికార్డు చేసి నిందితులకు విడివిడిగా 5 సంవత్సరాల కఠిన శిక్షలను విధించారు.

రామచందర్ సింగ్ (ముద్దాయి)కు రెండు శిక్షతో పాటు రూ 5 వందల జరిమానా విధిస్తూ జరిమానా చెల్లించనిచో మరో 2 నెలలు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశిస్తూ జడ్జి గత ఆగస్టు 2 వ తీర్పు చెప్పారు.

రోషన్ భానం అపహరణ కేసును పునర్విచారణ చేయవలసిందిగా హైకోర్టు ఆదేశించింది. కేసును సర్వి చారణ 12 రోజులపాటు జరిగింది. ఈ సందర్భంలో 16 మంది సాక్షులను విచారించారు. సాక్షులలో ఇద్దరిసాక్ష్యాలు ప్రతికూలంగా మారినవి.

ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ అశోక్ ప్రభృతులు, డిఫెన్సు తరపున సర్వశ్రీ అబ్దుల్ కాదిర్ సిద్దికీ, పరీప్ మహమ్మద్, సత్యనారాయణ కోరుకు వాదించారు.